తీన్మార్
తెలుగు దినపత్రిక

## సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు వరమా ? శాపమా ?

సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం పారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. బ్యాటరీ తయారీలో కీలకమైన లిథియమ్ నిల్వలను జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల కనుగొన్నట్లు కేంద్ర గనుల శాఖ ప్రకటించింది. 59 లక్షల మెట్రిక్ టన్నుల లిథియం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ అంచనా నిజమైతే ప్రపంచంలోనే అత్యధిక లిథియమ్ నిల్వలున్న దేశాల్లో భారతదేశం రెండో స్థానంలో ఉంటుంది. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్, ఏపీ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణల్లో 51 చోట్ల ఖనిజ నిల్వలను గుర్తించారు. వాటిలో 5 బంగారు గనులు సైతం ఉన్నాయి. అంతేకాకుండా పొటాష్, మాలిబ్డినం వంటి లోహాలను గుర్తించారు. అయితే ఇలాంటి సహజ, ఖనిజ నిక్షేపాలు ఆయా ప్రాంతాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు, భవిష్యత్తుకు వరమా? శాపమా? అనే చర్చ అవసరమవుతున్నది. లిథియమ్ అయినా ఇతర ఖనిజ నిక్షేపాలైనా వాటిని మైనింగ్ చేసి, వెలికి తీయాలంటే ప్రకృతి, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. నేల, నీరు, గాలి కలుషితమవుతాయి. ఉదాహరణకు ఒక టన్ను లిథియమ్‌ను ఉత్పత్తి చేయడానికి 2.2 మిలియన్ లీటర్ల నీరు అవసరమవుతుంది. పర్యావరణంపై పడే ప్రభావాన్ని పట్టించుకోకుండా లిథియమ్‌ను వెలికి తీయడానికి ప్రయత్నిస్తే 'జోషి మఠ్' లాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదముంటుంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వాడే బ్యాటరీల్లో లిథియమ్‌ను వినియోగిస్తున్నారు. దీంతో కర్బన ఉద్గారాలు ఎంతో మేర తగ్గించవచ్చని వాదించే వారూ ఉన్నారు. అయితే లిథియమ్ మైనింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే కర్బన ఉద్గారాలను కూడా మనం తోసిపుచ్చలేం. లాభనష్టాలను బేరీజు వేసుకొని, అన్నింటిని సమతుల్యం చేసి ముందుకు సాగితేనే ఫలితముంటుంది. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుండడంతో లిథియమ్ వెలికితీతపై ఇప్పటికే అర్జెంటీనా, బొలీవియా వంటి దేశాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేంద్ర గనుల శాఖ అంచనా వేసినట్టు జమ్మూకాశ్మీర్‌లో 59 లక్షల టన్నుల లిథియమ్ నిల్వలు ఉండి, పర్యావరణంపై కనీస ప్రభావంతో వాటిని వెలికితీసినా.. అది దేశ ఆర్థిక వ్యవస్థకు, భౌగోళిక పరిస్థితులకు ఏ మేరకు లాభసాటిగా ఉంటుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. చమురు నిల్వలను కనుగొన్నప్పుడు గల్ఫ్ దేశాలు జాక్ పాట్ కొట్టినట్టే భారతదేశ పరిస్థితి ఉండబోతున్నదనే వాదనా ఉన్నది. ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే వివిధ దేశాల్లో పెద్ద ఎత్తున సహజ నిక్షేపాలను కనుగొన్నప్పుడు ఆ దేశాలపై పడ్డ ప్రభావాన్ని చూస్తే అనేక ఆసక్తికర విషయాలను మనం గమనించవచ్చు. కొన్ని దేశాలు సానుకూల పరిస్థితులను సృష్టించుకొని అభివృద్ధి దిశలో పయనించగా, సరైన ప్రణాళికలు లేకుండా మరికొన్ని దేశాలు దీర్ఘకాలికంగా అనేక రంగాల్లో వెనకబాటుకు గురయ్యాయి. గతంలో గల్ఫ్ దేశాలతోపాటు నార్వే, ఆస్ట్రేలియా, రువాండా లాంటి దేశాల్లో పెద్ద ఎత్తున చమురు నిల్వలను కనుగొన్నారు. వీటి వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయాయి. అదే సమయంలో వీటికి భిన్నమైన ఉదాహరణలు సైతం మనకు కనిపిస్తాయి. సహజ, ఖనిజ నిక్షేపాలే కొన్ని దేశాలకు శాపంగా మారినట్టు చరిత్ర చెబుతున్న వాస్తవం. 'డచ్ డిసీజ్' పేరుతో నెదర్లాండ్స్ ఎదుర్కొన్న పరిస్థితులు ప్రపంచానికి ఇప్పటికీ ఒక ఉదాహరణగా ఉన్నాయి. 1959లో నెదర్లాండ్స్‌లో భారీ ఎత్తున గ్యాస్ నిల్వలను కనుగొనగా అప్పటి నుంచి ఆ దేశం వాటిని పెద్ద ఎత్తున ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇన్‌స్టంట్‌గా అది దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో లాభం చేకూర్చినా, దీర్ఘకాలిక వృద్ధిలో తీరని నష్టాన్ని మిగిల్చింది. ఓ దశాబ్దం తర్వాత అంటే 1970-77 మధ్యలో పరిశీలిస్తే ఆ దేశ నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకున్నది. అంతకు ముందు అది ఒక శాతానికి మాత్రమే పరిమితమై ఉన్నది. ఎందుకంటే పెట్టుబడులంతా ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం, ఇతర రంగాలు, తయారీ పరిశ్రమలను పట్టించుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమైందని ఆర్థిక విశ్లేషకులు నిర్ధారించారు. అంతేకాకుండా 1908లో ఇరాన్‌లో ఆయిల్ నిల్వలను కనుగొన్నారు. అక్కడ ఇతర రంగాలు అభివృద్ధి చెందకపోవడం, అక్షరాస్యత అంతంతమాత్రంగానే ఉండడంతో పెట్టుబడులు, మానవ వనరులన్నీ 'ఆయిల్' రంగం వైపు మళ్లాయి. దీంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒకే వనరుపై ఆధారపడి నడపాల్సి వచ్చింది. దీంతో మిగిలిన రంగాలు భారీ నష్టాలను చవిచూశాయి. ఎన్నో సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలున్నా అవినీతి, సరైన ప్రణాళిక లేకపోవడంతో కాంగో, జింబాబ్వే లాంటి దేశాలు ఇప్పటికీ పేదరికంలోనే మగ్గుతున్నాయి. గల్ఫ్ దేశాల కరెన్సీ పూర్తి స్థాయిలో పెట్రో ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నది. ఇతర ఎలాంటి వస్తువులను ఆ దేశాలు ఎగుమతి చేయవు. దీంతో 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులను అవి ఎదుర్కోలేదు. అదే సమయంలో ఆస్ట్రేలియా, నార్వే దేశాలను పరిశీలిస్తే ఖనిజ నిక్షేపాలతోపాటు ఇతర రంగాలపై కూడా దృష్టి సారించాయి. విద్య, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి 'డచ్ డిసీజ్' లాంటి పరిస్థితులు రాకుండా తప్పించుకోగలిగాయి. అంతేకాకుండా సౌది, దుబాయి, యుఎఇ వంటి దేశాలు తమ ప్రాంతాలను టూరిస్ట్ హబ్ లుగా మార్చి తమ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నా యి.ఎంత పెద్ద ఎత్తున సహజ వనరులు, ఖనిజ నిక్షేపాలు దొరికినా..పూర్తి స్థాయిలో వాటిపై ఆధారపడకపోవడమే మంచిది. ఆనిక్షేపాల వద్ద ఒకరిద్దరు వ్యాపారులు మాత్రమే లాభపడేలా కాకుం డాసరైన ప్రణాళికలు రూపొందించి ప్రజలందరికీ లాభం జరిగేలా చర్యలు చేపట్టాలి. ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి లాభాలను విద్య, మౌలికసదు పాయాల కల్పనలో ఖర్చు చేయాలి.

# అటు వైపు కందాళ....ఇటు వైపు ఎవరు...?

- సై అంటే సై అంటూ పోటా పోటీ - కందాళను డీ కొట్టడానికి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు.....?
- కొలిక్కి రాని పాలేరులో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక....! - తుమ్మల కాంగ్రెస్ లో చేరడం ఖాయమేనా....?






ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్): ఇప్పుడు ఆ సీటే హాట్ టాపిక్ అయింది, ఎవరి నోట విన్నా ఆ సీటు పైనే ఆసక్తికరమైన చర్చ, ఒక్క మాట చెప్పాలంటే రాజకీయ విశ్లేషకులు సైతం దృష్టి సారిస్తున్న నియోజకవర్గం, అదే ఖమ్మం జిల్లాలోనీ పాలేరు నియోజకవర్గం, ఇక్కడ అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన టిఆర్ఎస్ తొలి జాబితాలో సీటు ఖరారు కావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పోటీలో ఉండనున్నారు. ఇక ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ నుంచే అసలు అభ్యర్థి ఎవరో తెలియక సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. పాలేరు నియోజకవర్గంలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుండి సీటు ఆశిస్తున్న వారిలో బట్టి విక్రమార్క ఆశీస్సులు ఉన్న నాయకుడు రాయల నాగేశ్వరరావు ముందు ఉన్నారు. కానీ తాజా పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనూహ్యంగా తెరమీదకు వచ్చారు. ఇప్పుడు వీరిలో ఎవరికి సీటు దక్కుతుందో తెలియక కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ అభ్యర్థిగా రాయల నాగేశ్వరావు లేదా వైఎస్ఆర్ టీపీ నీ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తే ఆమె పోటీలో ఉండనుందని అనుకుంటున్న తరుణంలో బీఆర్ఎస్ నుండి బయటికి వచ్చిన నేత శ్రీనివాస్ రెడ్డి కూడా తను దరఖాస్తు చేసిన స్థానాల్లో పాలేరు ఉండటం విశేషం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ పాలేరు సీటు ఆశించి భంగపడ్డ తుమ్మల నాగేశ్వరరావు కూడా రేపో మాపో కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని ఆయన కూడా పాలేరు సీటు నే ఆశించటంతో వీరిలో ఎవరికి సీటు ఇవ్వాలో అర్థం కాక అధిష్టానానికి పాలేరు సీటు తలనొప్పిగా మారింది అంటున్నారు.

**తుమ్మల కాంగ్రెస్ లోకి వచ్చేనా..?**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ నుండి పాలేరులో పోటీ చేస్తానని, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లతో నియోజకవర్గ ప్రజల కాళ్ళు కడుగుతా ఇదే నా చివరి కోరిక అన్నారు. కానీ సీటు దక్కలేదు. సీటు దక్కకపోయిన పాలేరు నుండే పోటీలో ఉంటానని ఘంటాపథంగా అభిమానులకు చెప్పారు. అయితే ఏ పార్టీ అనేది మాత్రం ఇంకా సస్పెన్స్.

తాజా పరిణామాల నేపథ్యంలో అయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం పాలేరు నుంచి పోటీ చేయటం పక్కా అనే సమాచారం అందుతుంది. దానికి బలం చేకూరుస్తూ అభిమానులు, అనుచరులు కూడా ఈ మధ్య తీసిన ర్యాలీలో ఎక్కడ బీఆర్ఎస్ జెండా లేకుండా జాగ్రత్తపడ్డారు. అలాగే తుమ్మల కూడా అనుచరుల కోరిక మేరకే నిర్ణయం ఉంటుందని ప్రకటించాడు. ఇదంతా చూస్తుంటే పాలేరు నుంచి పోటీలో ఉండనున్నారు.

**అనూహ్యంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు .**

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తరువాత ఆయన ఖమ్మం లేదా కొత్తగూడెం నుండే పోటీలో ఉంటారు అనుకుంటున్నారు. ఇప్పుడు పాలేరు నుంచి పోటీ చేసే పేర్లలో ఆయన పేరు కూడా వినిపిస్తుంది. కావాలనే పాలేరు నుంచి పోటీకి దరఖాస్తు చేశారా, లేదా పాలేరులో పోటికి ఆయన సిద్ధపడే దరఖాస్తు చేశారని తెలియాలి. అంతేకాదు బలమైన అభ్యర్థుల కోసం ఆయన దరఖాస్తు చేశారనే వాదన కూడా ఉంది. అంటే తుమ్మల, షర్మిల క్లోజ్ అని కూడా చర్చించుకుంటున్నారు.

**షర్మిల పాలేరు పోటీ చేసినా..?**

సొంతంగా స్థాపించి, రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి సంచల సృష్టించిన నాయకురాలు షర్మిల, ఈ మాజీ ముఖ్యమంత్రి కూతురు పాలేరులో పాదయాత్ర సందర్భంగా పాలేరు నుంచి పోటీ చేస్తానని మాట ఇచ్చారు. ప్రస్తుతం ఆమె పార్టీని కాంగ్రెస్లో విలీనం చేసి పాలేరు సీట్ ను ఆశిస్తున్నట్టు బొగట్ట, అన్ని కుదిరితే పాలేరు నియోజకవర్గం నుంచి పోటికి సిద్ధమంటుందనీ సమాచారం, అయితే ఆమెను తెలంగాణలో హైదరాబాదులోని సికింద్రాబాద్ నుండి పోటీలో ఉండాలని అధిష్టానం సూచిస్తుందని కూడా పుకారు ఉంది. అయితే పాలేరు మట్టి సాక్షిగా ఆమె పోటీలో ఉంటానని మాట ఇచ్చారు. మరి వెనకకు వెళ్లినా..? తెలియలేదు ఉంది.

**రాయల నాగేశ్వరరావు పాలేరుపై పట్టు వదిలేనా..?**

గత రెండున్నర ఏళ్లుగా పాలేరులో కాంగ్రెస్ కార్యక్రమాలు చేస్తుంది ఈయనే, ఒక్క మాటలో చెప్పాలంటే పాలేరులో కాంగ్రెస్ బలోపేతం కోసం ఎంతో చేశాడు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీచేసి గట్టి పోటీలు ఇచ్చాడు. మొదటి నుండి కూడా పాలేరు నియోజకవర్గం పై దృష్టి సారించాడు. ఎంతోకాలంగా పాలేరుని అంటిపెట్టుకొని ఉన్నాడు. మృతుల కుటుంబాలకు, గుడులకు, గోపురాలకు ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారు. భట్టి విక్రమార్క కి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పాలేరు నుంచి పోటీ చేయబోయేది నేనే అని కూడా చాలా సార్లు చెప్పాడు. ఇప్పుడు పోటీలో ఉండేనా..లేదా కొద్దిరోజుల్లో తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రధానంగా పోటీలో ఉన్నది ఈ నలుగురు వీరుల ఎవరికి సీటు వస్తుంది ఎవరికి రాదు అని మున్ముందు తెలియనుంది.

## కాగితాలకే పరిమితమైన హరితహారం మొక్కలు

ఆసిఫాబాద్:ఏటా నిర్వహించే హరితహారం కార్యక్రమానికి శాఖల వారీగా ఘనమైన లక్ష్యాలు నిర్దేశించుకోవడం, భారీగా నిధులు వెచ్చించడం తప్పితే, క్షేత్ర స్థాయిలో పచ్చదనం కనిపించడం లేదు. లెక్కల కోసం నాటిన మొక్కలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. నాటిన వాటిని రక్షించకపోవడం, నర్సరీల్లో సైతం పర్యవేక్షణ కొరవడటం వల్ల విత్తు దశ నుంచే మొలకకు నిర్లక్ష్యం అనే రోగం అంటుకుంటోంది. వెరసి హరిత లక్ష్యానికి విఘాతం కలుగుతోంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో సరిపడా నీళ్లు లభించక నాటిన, నర్సరీల్లో మొలకలు ఎండిపోతున్నాయి. రహదారుల వెంట, ప్రకృతివనాల్లో వందలాది మొక్కలను నాటకుండానే వృథాగా పడేశారు. అనేక నర్సరీల్లోనూ మొక్కలు కుప్పలుగా పడేసి ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా అటవీశాఖవి 16 నర్సరీలు, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవి 335 నర్సరీలున్నాయి. వీటి పరిధిలో 54.97 లక్షల మొక్కలను పెంచుతున్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 35 లక్షల మొక్కలను నాటాలన్నది అధికారుల లక్ష్యం. గతేడాది 38 లక్షలు నాటారు. ప్రస్తుతం తగిన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలా నర్సరీల్లో ఇంకా మొలకలు రాలేదు. వచ్చినవి నీరు పట్టకుంటే పనికిరాకుండా పోయే ప్రమాదముంది. రహదారుల వెంట, చెరువు, కాలువల గట్లు, ప్రభుత్వ భవనాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటుతున్నా.. నిర్వహణ గాలికొదిలేస్తున్నారు. విత్తే దశ నుంచి మొక్క నాటే వరకు ప్రతీ దశలో నిధులు ఖర్చు చేస్తున్నారు. నర్సరీలో మొక్కను తీసుకుని రవాణా ఛార్జీలు, గుంత తవ్వడం, నాటడం వరకు రూ.30 ఖర్చు



చేస్తున్నారు. గతేడాది జిల్లా వ్యాప్తంగా 29 లక్షల మొక్కలు నాటగా.. ఇందుకు రూ.8.7 కోట్లు ఖర్చు చేశారు. రహదారుల పక్కన నాటిన మొక్కలకు ఉతకర్రకు రూ.17, చుట్టూ ముళ్ల కంచె, రక్షణగా జాలీ ఏర్పాటు చేయడానికి రూ.170 వెచ్చిస్తున్నారు. ముళ్ల కంచెలు, రక్షణ జాలీలు చాలాచోట్ల కనుమరుగు అయ్యాయి. మొక్కలు లేకుండా కేవలం ఉతకర్రలే మిగిలాయి. వేసవిలో నర్సరీల్లో మొక్కలకు తప్పనిసరిగా నీటిని అందించాలని పంచాయతీ అధికారులకు చెప్పాం. రహదారుల పక్కన నాటిన వాటికి సైతం రక్షణ చర్యలు తీసుకుంటాం. తిర్యాణి మండలం గడలపల్లి నర్సరీలో నీరు లేక ఎండిపోతున్న మొక్కలు ఇవి. పల్లెల్లోని అనేక నర్సరీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వేసవిలో స్థానికంగా నీరు అందుబాటులో లేకపోవడం, పంచాయతీలకు నిధుల లేమితో పెరిగే మొక్కలకు తగినంత నీటిని పట్టలేకపోతున్నారు.

## రహదారి పనులకు పంచాయతీ ట్యాంకర్!



మందమర్రి:మందమర్రి మండలం శంకర్‌పల్లి గ్రామంలో పంచాయతీకి మంజూరైన ట్యాంకర్‌ను ప్రజాప్రతినిధి నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులకు వినియోగిస్తుండడం వివాదాస్పదంగా మారింది. గ్రామంలో 150 మీటర్ల సీసీ రహదారి నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.7 లక్షలు మంజూరయ్యాయి. ఈ క్రమంలో గ్రామ సర్పంచి రహదారి పనులను నాలుగు రోజుల క్రితం ప్రారంభించారు. దీనికోసం పంచాయతీకి మంజూరైన నీటి ట్యాంకర్ (వేరొక ట్రాక్టర్ ఇంజన్‌తో)ను వినియోగించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామ అవసరాలకు వినియోగించాల్సిన నీటి ట్యాంకర్‌ను ఇతర పనులకు ఉపయోగిస్తున్నా అధికారులు, ప్రజాప్రతిని ధులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు అన్నారు. ఈ విషయమై సర్పంచి సదిని వివరణ కోరగా చాలా మండలాల్లో ఇలాగే వినియోగిస్తున్నారని, ఇది పెద్ద విషయమేమి కాదన్నారు. అనంతరం ఎంపీడీవో శశికళను వివరణ కోరగా ట్యాంకర్‌ను అలా వాడకూడదని, ఇందుకు సంబంధించి చర్యలు తీసుకుంటామన్నారు.

## అందని ఆరోగ్య కిట్లు




మంచిర్యాల : బాలికా విద్యకు ప్రాధాన్యమిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వాలు, పాలకులు చెబుతున్నా అది ప్రకటనలకే పరిమితమవుతోంది. కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో సదుపాయాల గురించి పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని అవగాహన కల్పిస్తున్నా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వసతులను విస్మరిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో కస్తూర్బా విద్యాలయాలు కొనసాగుతున్నాయి. ఆరు నుంచి ఇంటర్ వరకు బోధనలు సాగుతు న్నాయి. ఇందులో చదివే బాలికల వ్యక్తిగత పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారింది. విద్యాశాఖ ఏటా వివిధ రకాల వస్తువులతో కూడిన కిట్లు గతంలో అందజేసేది. కొవిడ్ నేపథ్యంలో మూడేళ్లుగా పంపిణీ పూర్తిగా నిలిచిపోయింది. సబ్బు, కొబ్బరి నూనె, టూత్‌పేస్టు శానిటరీ ప్యాడ్స్ తదితర 16 వస్తువులతో కూడిన కాస్మొటిక్ కిట్లు ప్రతి మూడు నెలలకోసారి ఇచ్చేవారు. ఈ విద్యాసంవత్సరం ముగింపు దశలో ఉన్నా పట్టించుకునేవారు కరవయ్యారు. ఆరోగ్య కిట్లకు బదులుగా నెలకు రూ. 100 ఇవ్వనున్నట్టు నిర్ణయించి జిల్లా విద్యాశాఖలకు సమాచారం అందించారు.

ఇందుకు విద్యార్థుల చేత బ్యాంకు ఖాతాలు తెరిపించి సంబంధిత వివరాలు ప్రభుత్వానికి అందజేశారు. ఈ ప్రక్రియ గతేడాదే పూర్తయినా ఇంతవరకు ఖాతాల్లో నగదు జమ కాలేదు. పాఠశాలలు ప్రారంభమై ఈ ఏడాది 10 నెలలు గడుస్తున్నా ఎప్పుడిస్తారో అధికారులకు సమాచారం లేదు. ప్రభుత్వం నుంచి సరఫరా నిలిచిపోవడంతో ప్రస్తుతం విద్యార్థినులు ఇంటి నుంచే సామగ్రి తెచ్చుకుంటున్నారు. ఒక్కో విద్యార్థినికి నెలకు రూ. 400 వరకు ఖర్చవుతోంది. ఇవీ తమకు భారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చుకున్న వస్తువులు అయిపోగానే మళ్లీ కొనడానికి బాలికలు ఉపాధ్యాయులకు సమాచారం ఇస్తే వారు తల్లిదండ్రులకు చెప్పాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా భారంగా మారింది.

## డంప్ యార్డులు శుభ్రం!

### నిధులు విడుదల చేసిన పురపాలక శాఖ



కొత్తగూడెం : పరిసరాలను సుందరంగా మార్చేందుకు పురపాలక శాఖ నడుం బిగించింది. డంప్ యార్డుల రూపురేఖల్ని మార్చాలన్న యోచన, ఇందుకు సంబంధించిన ఉత్తర్వు గతేడాది ఏప్రిల్‌లో విడుదలైనా కసరత్తు పూర్తయ్యే వరకు దాదాపు ఏడాది పట్టింది. కొద్ది రోజుల క్రితం కొత్తగూడెం పురపాలక డంప్ యార్డులో చెత్త శుద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొత్తగూడెం పురపాలకంలో వారం క్రితం శుద్ధి పనులు ప్రారంభమయ్యా యి. మిగిలిన చోట్లా కొద్ది రోజుల్లో ప్రారంభించే వీలుంది. వర్షాకాలంలోపు ఈ పనులు పూర్తయితే డంపింగ్ యార్డులో ఉద్యానం, డీఆర్‌సీసీ, కంపోస్ట్ యార్డు అందుబాటులోకి రానున్నాయి. డంప్‌యార్డు పరిసరాలు సర్వాంగ సుందరంగామారుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 132 పురపాలక సంఘాల ను క్లస్టర్‌లుగా విభజించి వాటిల్లో డంప్‌యార్డుల శుద్ధి బాధ్యతలు పలు ఏజెన్సీలకు అప్పగించారు. భద్రాద్రికొత్తగూడెం, ఎంఎస్ క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు అప్పగించారు

# ఆజాది కా అమృత్ మహోత్సవ్

**- మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం**

**- పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ నాయుడు**



**పెబ్బేరు, సెప్టెంబరు 01(తీన్మార్ న్యూస్):** పెబ్బేరు మండల బిజెపి అధ్యక్షుడు భగవంతు యాదవ్ అధ్యక్షతన ప్రతి గ్రామము నుండి మట్టి సేకరించి దేశ రాజధాని లో పవిత్ర వాటిక నిర్మాణం కోసం ఈరోజు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో శ్రీ శ్రీ చింతలవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెబ్బేరు మండల రూరల్ ఇన్చార్జి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.నారాయణ పాల్గొని మట్టి కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు రాగి చెంబులో దేవస్థానంలోని సన్నిధిలో ఉన్న మొట్ట మొదటి మట్టి తీసుకుని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజారి పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో భారత జాతీయ త్రివర్ణ పథకం పట్టుకొని భారత్ మాతకు జేజేలు పలుకుతూ ఇంటింటికి దగ్గర మట్టిని స్వీకరించారు. గ్రామంలో అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ మాట్లాడుతూ దేశంలోని దేశం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన అమర సైనికులకు దేశం స్వతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన స్వతంత్ర సమరయోధులకు దేశం కోసం రాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఈరోజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రాజధాని ఢిల్లీలోపవిత్ర అమృత వాటిక నిర్మాణం కోసం దేశంలోని ప్రతి ఇంటి నుండి మట్టిని ఇచ్చి భాగస్వాములు కావాలని చేపట్టిన ఈ కార్యక్రమాని దేశభక్తితో మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర మన మట్టి మన దేశం అనే నినాదంతో ప్రతి ఇంటి దగ్గర మట్టిని స్వీకరించి ఢిల్లీకి పంపించాలని ఈనెల ఒకటో తారీకు నుంచి నెల ఆఖరి వరకు ఈ కార్యక్రమం లో భాగస్వాములు కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, వనపర్తి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, మండల బిజెపి ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రాములు, బూతు అధ్యక్షులు సత్యం సాగర్, జలంధర్, గ్రామ యువకులు, ప్రజలు, భాగస్వాములయ్యారు.

# పెద్ద తాండ్ర పాడ్ లో పోషకాహార వారోత్సవాలు

**- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్**



**జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలోని పెద్ద తాండ్ర పాడ్ గ్రామం లోని అంగన్ వాడి సెంటర్ లో పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగాయి అని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలను దర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా సెప్టెంబర్ నెల 1నుండి 7వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వము చిన్న పిల్లల లో పోషకాహార లోపాలను అంతం చేయడానికి కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. అందుకే ఈ పోషకాహార వారోత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తారు అని ఆయన చెప్పారు. అంగన్ వాడి సెంటర్ లలో ఉన్న పిల్లలు కు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలు నిత్యం అందుబాటులో ఉన్న ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పోషక విలువలు కలిగిన ఆహారం ను సరిగ్గా తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే బెల్లం తో చేసిన వేరుశనగ, నువ్వుల ఉండలు తింటే ఐరన్, కాల్షియం మెండుగా ఉంటాయి అని ఆయన అన్నారు. పిల్లలకు చదువుతో పాటు ఆటపాటలు అలవర్చుకోవాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు, శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఆయన అన్నారు. మెను ప్రకారం పిల్లలకు సరైన పౌష్ఠిక ఆహారం ఇవ్వాలని ఆయన అన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే పై ఆరోపణలు

**- మంచాల మండలంలోని భూములకు బిఆర్ఎస్ పార్టీకి సంబంధం లేని విషయం**

**- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై అనుచిత ఆరోపణలు చేస్తే చూస్తూ సహించేది లేదు**

**- చౌకబారు ఆరోపణలు మానుకోకపోతే ఊరుకునేది లేదు**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చి అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాము అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఎలాంటి అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటించి మా పార్టీపై కుటుంబం పై మరో సారి ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. రాజకీయ లబ్దికోసమే ఈ ఆరోపణలు తప్ప మీడియా లో నాలుగు రోజులు కనిపించేందుకే ఈ పర్యటనలు, మల్ రెడ్డి రంగారెడ్డి ఇంట్లో ఎ చిన్న సమస్య ఉన్న మంచిరెడ్డి కుటుంబానికి సంబంధం ఉంది అనడం సిగ్గు చేటు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అవినీతిపరుల చిట్టలో మొదటి స్థానంలో ఉన్న మల్ రెడ్డి రంగారెడ్డి ఇలా ఎమ్మెల్యే పై ఆరోపించడం సరికాదు గత పదిహేను సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసింది మంచి రెడ్డి కిషన్ రెడ్డి అని, మల్ రెడ్డి రంగా రెడ్డి ఎన్నికల సమయంలో తప్ప, ఎప్పుడు కనిపించడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి మల్ రెడ్డి మతిస్థిమితం పోయిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పై అనవసర ఆరోపణలు చేస్తే రాబోయేకాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు.

# ఓటు నమోదుకు అఖిలపక్ష నాయకులు సహకరించాలి

**-తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**



**ఆలేరు, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** ఓటు నమోదుకు అఖిలపక్ష నాయకులు సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండేలా రాజకీయ పార్టీల నాయకులు కృషి చేయాలని కోరారు. 2,3 తేదీలలో నిర్వహించే ప్రత్యేక హెూదా నమోదు కేంద్రాల ద్వారా మార్పులు చేర్పుల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటర్ నమోదు పై అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండరాజ్ వెంకటేశ్వర్ రాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, నాయకులు పరిదే సంతోష్, కరికే మల్లేష్, వెంటిక మధు, తదితరులు ఉన్నారు.


# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**రాజాపేట, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** మండలంలోని రఘునాథపురం గ్రామంలో 14 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.100,116/- రూపాయల చొప్పున దాదాపుగా 14 లక్షల రూపాయలు విలువ చేసే కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అంతేకాకుండా రాజపేట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి దాదాపు 96 కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గోపగాని యాదగిరి గౌడ్, మండల రెవెన్యూ అధికారి రమేష్, రఘునాథపురం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, గుర్రం సిద్ధిరాములు, రామిండ్ల నరేందర్, కటకం వెంకటేష్, నల్ల అశోక్, భోగ రాజు, బింగి నగేష్, గోపగాని శ్రీనాథ్, బత్తం బాలరాజు, పులి నవీన్, బల్ల మురళి, మిట్ట కార్తీక్ గౌడ్, మార్కశివ గౌడ్, వడ్లకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి

**- కొలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**




**ఆలేరు, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి పథకం అని సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాకలో కళ్యాణ లక్ష్మి పథకం కింద 9 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి మంజూరైన లక్ష 116 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింట్లో పుట్టిన ఆడపిల్లలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో కొలనుపాకలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, తోడేటి నరేందర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన కల్పించిన నాయబ్ తహాశీల్దార్



**పెబ్బేరు, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం గ్రామంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ప్రజలను సిద్ధం చేసే విధానం లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వివి ఫాట్ లతో సహ ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని ఎన్నికల అధికారి అయినటువంటి నాయబ్ తహశీల్దార్ గడ్డం శివకుమార్ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎన్నికల ప్రాధాన్యత, ఓటు హక్కు యొక్క విలువ గురించి కల చేత బృందం చే ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలరాజు, కరోబార్ సుగుణబ్రహ్మం, అంగన్వాడీ టీచర్లు, పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**రాజాపేట, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** మండలంలోని సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త బత్తుల సత్తయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య మృతదేహానికి పార్టీ కండువా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, జిల్లా విజిలెన్స్ మెంబర్ సంధిల భాస్కర్ గౌడ్, మండల యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు సర్పంచ్ కర్ల కర్ణాకర్ రెడ్డి, భానుచందర్ రెడ్డి, బోనాల వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.


# ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి



**ఆలేరు, సెప్టెంబర్ 01(తీన్మార్ న్యూస్):** ఆలేరు మండలంలోని గుండ్లగూడ గ్రామంలో ఈరసరపు ప్రమీల గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రమీల మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## అధిక ఉప్పు ముప్పే..

# ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరిక



ప్రపంచవ్యాప్తంగా ఉప్పు వినియోగం గణనీయంగా పెరగడంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఆహార పదార్థాల ద్వారా సోడియం తీసుకునే మోతాదును 2025 నాటికి 30 శాతం తగ్గించాలని పెట్టుకున్న లక్ష్యానికి చాలా దేశాలు ఎంతో దూరంగా ఉన్నాయని పేర్కొంది. ఇలా అధిక మోతాదులో ఉప్పును తీసుకోవడం హృదయ సంబంధిత వ్యాధులతోపాటు మరణాలకూ దారితీస్తుందని హెచ్చరించింది. అధిక మోతాదులో సోడియం వాడటం హృద్రోగ, మూత్రపిండాల వ్యాధులు, ఊబకాయం గ్యాస్ట్రిక్ క్యాన్సర్, స్ట్రోక్, అకాల మరణాలకు దారితీస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. శరీరానికి అవసరమైన సోడియం మనకు ఉప్పు నుంచి లభిస్తుంది. దీంతోపాటు కొన్ని సహజ ఆహార పదార్థాల్లోనూ సోడియం గ్లుటామేట్ రూపంలో దొరుకుతుంది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం ప్రపంచ సగటు ఉప్పు వినియోగం రోజుకు 10.8 గ్రాములుగా ఉన్నట్లు డబ్ల్యూహెచ్‌వో అంచనా వేసింది. రోజుకు 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలన్న డబ్ల్యూహెచ్‌వో సిఫార్సు కంటే ఇది రెండింతలు ఎక్కువ కావడం గమనార్హం. డబ్ల్యూహెచ్‌వో సభ్య దేశాల్లో కేవలం 5 శాతం మాత్రమే తప్పనిసరి, సమగ్ర సోడియం తగ్గింపు విధానాలను అమలు చేస్తున్నాయని, 73 శాతం సభ్యదేశాలు అటువంటి విధానాలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని నివేదికలో తేలింది. 'భారత్‌లో ప్రీ-ప్యాకేజ్డ్ ఫుడ్‌పై తప్పనిసరి సోడియం డిక్లరేషన్ నిబంధన ఉంది. ఇతర తప్పనిసరి చర్యలు ఏమీ లేవు' అని పేర్కొంది. అయితే, సోడియం తగ్గింపు విధానాలను అమలు చేయడం వల్ల 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 70 లక్షల మంది ప్రాణాలు కాపాడవచ్చని నివేదిక పేర్కొంది. 'అనారోగ్యకర ఆహార అలవాట్లు ప్రపంచవ్యాప్తంగా మరణాలు, వ్యాధులకు ప్రధాన కారణం. సోడియం అధికంగా తీసుకోవడం కూడా ఇందులో ఒకటి' అని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ అన్నారు. 'అనేక దేశాలు ఇంకా ఎటువంటి తప్పనిసరి సోడియం తగ్గింపు విధానాలను అవలంబించలేదని ఈ నివేదిక చెబుతోంది. ఫలితంగా అక్కడి ప్రజలకు గుండెపోటు, ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదం పొంచి ఉంది' అని టెడ్రోస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని దేశాలు అప్రమత్తం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇన్‌ఫ్లుయెంజా కేసులు

# తగ్గుముఖం..: కేంద్రం అంచనా!

దిల్లీ: కొవిడ్ మహమ్మారి నుంచి కోలుకుంటున్న వేళ.. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వ్యాప్తి కలవరపెడుతోంది. ఇన్‌ఫ్లుయెంజా ఉపరకమైన వైరస్ కారణంగా మరణాలు కూడా నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. సీజనల్ ఇన్‌ఫ్లుయెంజా కేసుల పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్న కేంద్రం.. మార్చి చివరి నాటికి ఈ కేసులు తగ్గుముఖం పట్టే అవకాశముం దని అంచనా వేసింది. 'పలు రాష్ట్రాల్లో సీజనల్ ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వ్యాప్తి పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. ఇన్‌ఫ్లుయెంజా వైరస్ ఉపరకమైన హెచ్3ఎన్2 వైరస్ తీవ్రత, మరణాల రేటును పరిశీలిస్తున్నాం. పిల్లలు, ఇతర అనారోగ్యాలతో బాధపడే వృద్ధులు ఈ వైరస్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ సీజనల్ ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు ప్రపంచంలో అన్ని చోట్లా ఉన్నాయి. కొన్ని నెలల్లో ఈ వైరస్ వ్యాప్తి తీవ్రతవేగంగా ఉంటుంది. భారత్ లోనూ ఏటా రెండుసార్లు దీని వ్యాప్తి కన్పిస్తుంది. అందులో ఒకటి మధ్య ఉంటుంది. ఈ కేసులు మార్చి చివరి నాటికి తగ్గుముఖం పట్టే అవకాశముంది" అని కేంద్ర ఆరోగ్యశాఖ తన ప్రకటనలో వెల్లడించింది. హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కారణంగా కర్ణాటకలో 82 ఏళ్ల వ్యక్తి మరణించగా.. హరియాణాలో 56 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. హరియాణాకు చెందిన వ్యక్తి ఈ ఏడాది జనవరిలోనే హెచ్3ఎన్2 వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ కాగా.. ఇటీవల అతడు మృతిచెందినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# అందని రాయితీలు.. మూతపడుతున్న పరిశ్రమలు



కరీంనగర్ :పరిశ్రమల ఏర్పాటుతో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు నెలకొల్పడానికి ముం దుకొచ్చే వారికి సత్వర అనుమతులు ఇవ్వాలనే ఉద్దేశంతో టీఎస్ఐపాస్ విధానాన్ని అమలు చేస్తోంది. టీ–ప్రైడ్, టీ–ఐడియా పథకాల ద్వారా ప్రోత్సాహకాలు అందజేస్తోంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆదుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ సర్కార్ టీ–ప్రైడ్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు పలు రాయితీలు అందజేస్తోంది. పెట్టుబడి రాయితీ (పురుషులకు 35 శాతం, మహిళలకు 45 శాతం, గరిష్ఠం రూ. 75 లక్షల వరకు), విద్యుత్తు యూనిట్‌కు రూ. 1.5, పావలావడ్డీకి రుణాలు, ఇవే కాకుండా వాహనాలకూ రాయితీ ఇస్తోంది. టి–ఐడియా పథకం ద్వారా పరిశ్రమలను నెలకొల్పడానికి ముందుకొచ్చే అన్ని వర్గాలకు ప్రోత్సాహకాలు ఇస్తోంది. పెట్టుబడి రాయితీ కింద (పురుషులకు 15 శాతం, రూ. 20 లక్షలు, మహిళలకు 25 శాతం, రూ. 30 లక్షలు), పావలా వడ్డీకి రుణాలు, విద్యుత్తు యూనిట్‌కు రూ. 1 చెల్లిస్తోంది. రాయితీలు ఐదేళ్ల వరకు వర్తిసాయి. విద్యుత్తు రాయితీ, పావలా వడ్డీకి ఆరు నెలలకు ఒకసారి ఆన్‌లైన్‌లో దరఖాస్తు (రెన్యూవల్) చేసుకోవాలి. గడువు దాటినా.. ఆరు నెలల నుంచి ఏడాదిలోపు దరఖాస్తు చేస్తే రాయితీలో సగం మాత్రమే చెల్లిస్తారు. పెట్టుబడి రాయితీని మాత్రం ఒక్కసారి మాత్రమే ఇస్తారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగు ణంగా నూతన యంత్రాలు అమర్చుకోని ఉత్పత్తిని పెంచాలని చూస్తున్న పారిశ్రామికవేత్తలకు ఇది ఆర్థికంగా ఇబ్బందికరంగా మారింది. రావాల్సిన బకాయిలు రాక, కొత్త యంత్రాలు సమకూర్చుకోలేక కొందరు పరిశ్రమలను మూసివేస్తున్నారు. జిల్లాకు కోట్లాది రూపాయల రాయితీ నిధులు రావాల్సి ఉందని, ఏళ్లు గడుస్తున్నా ప్రోత్సాహకాలు రాకపోవడంతో నిరాశ, నిస్పృహల్లో ఉన్నట్లు పారిశ్రామిక వర్గాలు తెలిపాయి. అప్పులు తెచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారు వడ్డీలు చెల్లించలేక ఇబ్బంది పడు తున్నారు. రాయితీ నిధులు విడుదల చేయాలని వారు కోరుతున్నారు. ప్రోత్సా హక నిధులు రాక ఏళ్లు అవుతుండడంతో పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గ్రానైట్ పరిశ్రమలకు సంబంధించి సుమారు రూ. 80–100 కోట్లు రావాల్సి ఉంటుంది. మార్కెట్ సౌకర్యం లేక, రాయితీ నిధులు సకాలంలో రాకపోవడంతో గ్రానైట్ పరిశ్రమ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. కొందరు యూనిట్లను మూసి వేస్తున్నారు. వెంటనే రాయితీ నిధులు విడుదల చేయాలి. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చే ఔత్సాహికులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్తు రాయితీలను సకాలంలో విడుదల చేయాలి. సంవత్సరాలు గడుస్తున్నా నిధులు విడుదల చేయకపో వడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. పాత యంత్రాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలంటే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పరిశ్రమ మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.


## శంకుస్థాపన చేశారు..

# విస్తరణ మరిచారు!




నర్సాపూర్:రూ. 50 లక్షల నిధులు మంజూరయ్యాయని ప్రకటించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేయించారు. ఆరు నెలలు గడుస్తున్నా పనులు మాత్రం పట్టాలు ఎక్కడంలేదు. వెరసి ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. నర్సాపూర్‌లోని పోలీస్‌స్టేషన్ ముందు నుంచి మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి వరకూ గల అంతర్గత రహదారి ఇరుకుగా మారింది. పట్టణంలోకి ప్రవేశించడానికి ఇదే ప్రధానమైంది. తెదేపా ప్రభు త్వ హయాంలో జన్మభూమి కార్యక్రమంలో పనికి ఆహార పథకం కింద సీసీ రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం ధ్వంసమై గోతుల మయమైంది. వర్షం పడితే నీరు నిలుస్తోంది. అంచుల్లో మట్టి అంతా భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో రోడ్డు దిగితే ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇరువైపులా కయ్యలు ఏర్పడ్డాయి. విస్తరించాలని పురపాలిక సాధారణ సమావేశంలో నిర్ణయించారు. పనులు చేపట్టాల్సిన 13వ వార్డు పురపాలిక ఛైర్మన్ మురళీయాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్నది కావడం ప్రత్యేకతను సంతరించుకుంది. అంతర్గత రహదారి నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ. 50 లక్షలు కేటాయించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆరు నెలల క్రితం పోలీస్ ఠాణా ఎదురు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. నేటికీ విస్తరణ కానీ, సుందరీకరణ కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదు. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇరువైపులా సీసీ రోడ్డును మూ డడుగుల మేర విస్తరిస్తే రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయి. దుకాణాలకు వచ్చే వినియోగదారుల వాహనాల పార్కింగ్ సమస్యా తీరుతుంది. ఇదే సమయంలో ఈ రోడ్డు పక్కన చోటుచేసుకున్న ఆక్రమణలను తొలగించాల్సి ఉంది. విస్తరణ పూర్తయితే పట్టణ వాసులు సంగారెడ్డి, కాగజ్‌మద్దూర్, నత్నాయిపల్లి, జిన్నారం వెళ్లడానికి సులువుతుంది. ఇక్కడ సంత నిర్వహిస్తారు. చిరు వ్యాపారులు రోడ్లపైనే విక్రయిస్తుండడం, అక్కడే వినియోగదారులు వాహనాలను ఆపడం వల్ల వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. సంతకు వచ్చే వారు కాలు తీసి కాలు మోపలేని పరిస్థితి. ఈ రోడ్డు విస్తరణకు ఆటంకాలు ఎదుర వుతుండడం వల్ల జాప్యమవుతున్నది వాస్తవమే. వీలైనంత త్వరగా పనులు చేపడతాం. పురపాలిక పరిధిలో రూ. 25 కోట్ల ఎస్డీఎఫ్ పనులు, రూ. 4.05 కోట్లతో టీయూఎఫ్ఐడీసీ పనులు దశలవారీగా చేయిస్తున్నాం.

# ఉపాధ్యాయులు ఒక్కరే బాధ్యతలు బోలెడు





కొత్తగూడెం:ఒక్కరే ఉపాధ్యాయుడున్నారు. ఆయన సెలవు పెడితే సమీప సీఆర్పీ కేవలం హాజరుతో సరిపెడుతున్నారని.. మరో ఉపాధ్యాయుడిని నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఏకోపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అరకొరగా మారింది. మరోవైపు ఉ పాధ్యాయ పోస్టులు 1,380 ఖాళీగా మారడం సమస్య మరింత జటిలం అయ్యేందుకు కారణమవుతోంది. ఖాళీల వివరాలను తాజా బదిలీలు, పదోన్నతుల సందర్భంగా గుర్తించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఒకే ఉపాధ్యాయులున్న చోట పనిఒత్తిడి అధికంగా ఉంటోంది. అయిదు తరగతుల వారికి బోధన, మధ్యాహ్న భోజనం నిర్వహణ, ఆపై పాఠశాలకు సంబంధించి పై అధికారులతో సమన్వయం, నివేదికల సమర్పణ సత మతం అయ్యేలా చేస్తోంది. ఏదైనా కారణాలతో ఉపాధ్యాయుడు రాకపోతే.. ఆయా రోజుల్లో విద్యార్థులకు అనధికారిక సెలవులు అమలవుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.జిల్లావ్యాప్తంగా 23 మండలాల్లో 777 ప్రాథమిక పాఠశాలున్నాయి. వీటిల్లో ఏకోపాధ్యాయులున్న వాటి సంఖ్య 276. ఇక్కడ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు 5,380 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కరోనా ముందు వరకు ఆయా చోట్ల ఉన్న ఖాళీల్లో స్థానిక విద్యా వాలంటీర్లు పనిచేసేవారు. అప్పటి వరకు బోధనకు ఏ ఆటంకం కలగలేదు. ఆ తర్వాత ఈ పోస్టులకు విరామం పలికారు. గతేడాది ప్రవేశాలు తక్కువ ఉన్న పాఠశాలల్లోని ఉ పాధ్యాయులను సర్దుబాటు చేశారు. దీనివల్ల ఏకోపాధ్యాయులున్న చోటమాత్రం ప్రయోజనం కలగలేదు. చాలామంది కొత్తచోటుకు వెళ్లేందుకు సుముఖత చూపలేదు. వీరి విషయంలో ప్రస్తుత విద్యా సంవత్సరమూ ఏ చర్యలు తీసుకోలేదు. కొవిడ్ తర్వాత చాలాచోట్ల అభ్యసనా సామర్థ్యాలు గణనీయంగా పడిపోయినట్లు సర్వేల్లో తేలింది. అశ్వారావుపేట కన్నాయిగూడెం ప్రాథమిక పాఠశాల ఇది. ఇక్కడ అయిదు వరకు 32 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు వస్తేనే బోధన. లేదంటే సెలవేనని తల్లిదండ్రులు వాపోతున్నారు.

# రైతన్నకు బెంగ దిగువకు గంగ..



మెదక్:చెక్‌డ్యాంలు, ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నప్పటికీ ఉష్ణోగ్రత తీవ్రత కారణంగా ఈ పరిస్థితి తలెత్తుతోంది. ఫిబ్రవరిలోనే ఈ పరిస్థితి ఉ ంటే మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో మరింత తీవ్రం కానుందని అధికా రుల అంచనా. గతేడాదితో పోలిస్తే ఈ సారి వరి సాగు భారీగా పెరి గింది. ఈ నేపథ్యంలో వరి పైరుకు చివరి దశలో నష్టం వాటిల్లే అవకా శం ఉంటుంది. జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఘనపూర్, హల్దీ ప్రాజెక్టుల నీళ్లతోనూ, వ్యవసాయ పంపు సెట్ల ఆధారంగా పంటలను పండిస్తారు. గతేడాది వానాకాలంలో వానలు జోరుగా కురిశాయి. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి నీళ్లు పెద్దఎత్తున చేరాయి. పలుమార్లు సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆనకట్టకు నీళ్లు వదిలారు. ఇటీవల కొండపోచమ్మ జలాశయం నుంచి వదలడంతో హల్దీ ప్రాజెక్టులోకి గంగ చేరింది. చెక్‌డ్యాంలు, ప్రాజెక్టుల్లో నీళ్లు సమృద్ధిగా ఉన్నప్పటికీ బోర్లలో వేగంగా పడిపోతున్నాయి. యాసంగిలో జిల్లాలో 2.67 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయగా, ఏకంగా 2.55 లక్షల ఎకరాల్లో వరి వేయడం విశేషం. గతేడాది 1.66 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. విస్తీర్ణం పెరగడంతో బోర్లతో నీటిని తోడటం పెరిగింది. భూగర్భ జలశాఖ అధికారులు జిల్లాలో 56 ప్రాంతాల్లో భూగర్భ జల మట్టాలను పరిశీలించారు. గత జనవరిలో జిల్లాలో 10.46 మీటర్ల సరాసరి నీటిమట్టం ఉండగా, ఫిబ్రవరి నెలాఖరున 1.7 మీటర్లు తగ్గి 12.16 మీటర్లుగా నమోదైంది. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్‌లో 2.75 మీటర్ల కనిష్ఠ లోతులో నీళ్లు ఉండగా, గరిష్ఠంగా చిన్నశంకరంపేట మండలం ధరిపల్లిలో 26.98 మీ దిగువకు పడిపోయింది. మెదక్ పట్టణ పరిధి పిల్లికొట్టాల్‌లో జనవరిలో 4.44 మీ లోతులో నీళ్లు ఉండగా, ప్రస్తుతం 4.37 మీ లోతులోనే అందుతుం డడం విశేషం. వరిసాగు పెరగడం, ఆరుతడి పంటలకు భూగర్భ జలా లనే వాడటం, ఎండలు ముదరడంతో పంటలకు నీటి అవసరం ఎక్కువై భూగర్భ జలమట్టం తగ్గుతోంది. చిన్నశంకరంపేట మండలం ధరిపల్లిలో గతేడాది ఫిబ్రవరిలో భూగర్భ జలమట్టం 6.78 మీటర్లు ఉండగా, ఈ ఏడాది అదే నెలలో 26.98 మీటర్లకు పడిపోయింది. అత్యంత లోతుకు భూగర్భ జలం పడిపోయింది ఇక్కడే. తూప్రాన్‌లో ఈ ఏడాది జనవరిలో 11.64 మీటర్ల నీటిమట్టం ఉండగా, ఫిబ్రవరికి వచ్చేసరికి 16.48 మీటర్లకు దిగింది. నెలలోనే 4.84 మీటర్లు పడిపోవడం ఆందోళన రేపుతోంది.

# మలి పూత నిలిస్తే మదురమే



ఖమ్మం :ఈ ఏడాది మామిడి పూత విరబూసింది. ఇది నిలిస్తే చెట్టునిండా కాయలే ఉంటాయని రైతులు గంపెడాశలు పెట్టుకున్నారు. కానీ నల్లతామ ర, తేనెమంచు ప్రభావంతో తొలి పూత సరిగా దక్కలేదు. పిందె దశలో మరోసారి పూత రావడంతో ఆశలు చిగురించాయి. వాతావరణం అను కూలిస్తే ఇది మంచి కాతగా మారుతుందని ఉద్యాన శాఖ అధికారు లంటున్నారు. ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో దాదాపు 39వేల ఎకరాల్లో మామిడి సాగవుతోంది. వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, తిరుమలాయపాలెం, కూసుమంచి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట తదితర మండలాల్లో విస్తారంగా తోటలు న్నాయి. ఖమ్మం జిల్లాలో దాదాపు 62 శాతం తోటలు సత్తుపల్లి నియోజకవర్గంలోనే ఉన్నాయి. బంగినపల్లి, రసాలు, తోతాపురి రకాలు ప్రధానమైనవి. గత ఏడాది పూత అరకొరగా రావడంతో దిగుబడిపై ప్రభావం చూపింది. సాధార ణంగా ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. ఉ మ్మడి జిల్లాలో సాధారణ దిగుబడి 1.47 లక్ష టన్నులు కాగా తెగుళ్లు, వాతా వరణ పరిస్థితుల నేపథ్యంలో గతేడాది 72వేల టన్నులకు పడిపోయింది.రెండోసారి పూత, పిందెలతో ప్రస్తుతం మామిడి తోటలు న్నాయి. పగలంతా ఎండ, రాత్రి చలి ఎక్కువగా ఉండటంతో పూత, కాతపై ప్రభావం పడుతుంది. రెండోసారి పూత 30–40 శాతం మాత్రమే నిలిచే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఆశాజనకంగా ఉన్నా పిందెలుగా మారే సమయంలోనే రైతులు అప్రమత్తంగా ఉండాలి. వాతావరణ మార్పులతో తెగుళ్లు సోకడం, పిందెల్లో రసం పీల్చే పురుగుల వ్యాప్తి, అధిక శాతం పిందెలు నేలరాలడం, కాయలపై మచ్చలు ఏర్పడటం వాటివాటితో నష్టం వాటిల్లే ప్రమాదముంది.మామిడి రైతులకు సూచనలు, సలహాలిచ్చి వెన్నుదన్నుగా నిలవాల్సిన ఉద్యాన కరవైంది. ఆ శాఖలో సిబ్బంది కొరత వేధిస్తుండటంతో సలహాలు, సూచనలు ఇచ్చేవారు కరవ య్యారు. మండలానికి ఒక ఉద్యాన శాఖాధికారి ఉండాల్సి ఉండగా ప్రస్తుతం నియోజకవర్గానికి ఒకరే ఉన్నారు.ప్రస్తుతం పిందెదశలో ఉన్న మామిడిలో తేనెమంచు, తామర పురుగు వంటి చీడల నివారణకు పిఫ్రోనిల్ మందును 2మి.లీ./లీ.నీటికి హెక్సాకొనజోల్ 2మి.లీ./1లీ.నీటికి కలిపి పిచికారి చేయాలి.అనే హార్మోన్ మందును 1మి.లీ./4.5 లీటర్ల నీటికి కలిపి అందించాలి. మామిడి నిమ్మకాయ పరిమాణంలో ఉన్నపుడు మోనోక్రొటోఫాస్ 2మి.లీ./1లీ. నీటికి కలిపి చెట్లపై పిచికారి చేయాలి.

# రహదారుల వెంబడి.. పరిశ్రమల వ్యర్థాలు



కోదాడ : జిల్లాలోని ప్రధాన రహదారుల వెంబడి ఆనుకొని ఉన్న పరిశ్రమ లు, పారాబాయిల్డ్ మిల్లుల నిర్వాహకులు వాటి నుంచి వెలువడే ప్రమాదకర వ్యర్థాలు వదులుతున్నారు. రహదారి పొడవునా ఆ నీరు ప్రవహించడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. ఈ గాలి పీల్చి రోగాలబారిన పడుతున్నామని ప్రయాణికులు చెబుతున్నారు. మిల్లులు, ఇతర పరిశ్రమల నుంచి వెలువడే ప్రమాదకర మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ప్రత్యేక యంత్రాలను ఏర్పాటు చేయాలి. కొన్ని చోట్ల మురుగు నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసినా వాటి నిర్వహణను గాలికొదిలేస్తున్నారు. నిర్వహణ ఆర్థిక భారమని భావించి చాలా మంది వాటిని పూర్తి స్థాయిలో వినియోగించ డంలేదు. అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదు. ఇప్పటి వరకు కాలుష్య వ్యర్థాలపై అధికారులు కేసులు నమోదు చేసిన ఆనవాళ్లు కూడా లేవు. కోదాడ నియోజకవర్గంలో ఖమ్మం వెళ్లే రహదారిలో తమ్మర, తమ్మరబండపాలెం సమీపంలో, గుడిబండ రోడ్డులో, కొమరబండ సమీపంలో పారాబాయిల్డ్ మిల్లులు, పరిశ్రమలు ఉన్నాయి. వాటి నుంచి వచ్చే వ్యర్థాలను రహదారుల వెంబడి యథేచ్ఛగా వదులుతున్నారు. సూ ర్యాపేట పట్టణంలోని శాంతినగర్‌లోని ఓ పరిశ్రమ నుంచి వ్యర్థాలు జాతీ య రహదారి వెంట ప్రవహిస్తూ, దుర్వాసనను వెదజల్లుతున్నాయి. జనగాంనకు వెళ్లే, ఖమ్మం వెళ్లే రోడ్డులో ఉన్న మిల్లుల నుంచి వ్యర్థాలు వస్తూనే ఉన్నాయి. హుజూర్‌నగర్ పట్టణంలోని కోదాడకు వెళ్లే రహదారి వెంబడి, లింగగిరి, మిర్యాలగూడ రహదారిలో ఉన్న మిల్లుల నుంచి వ్యర్థాలు వెలువడుతున్నాయి. మురుగు శుద్ధి నిర్వహణ పట్ల మిల్లుల యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు తెలిపారు. కొమరబండ, తమ్మర, తమ్మరబండ పాలెం, గుడిబండ రహదారుల వెంబడి వెళ్లేటపుడు దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు రహదారుల వెంబడి మురుగు వ్యర్థాలు రాకుండా చర్యలు చేపట్టాలి. జిల్లాలోని పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు పలు రహదారుల వెంబడి ప్రవహిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. పరిశ్రమల నిర్వాహకులు ఆ వ్యర్థాలను రహదారుల వెంబడి వదలొద్దు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం. స్థానికులు ఇబ్బందులు పడితే మా దృష్టికి తీసుకురండి.

# బొగ్గు దందా.. వసూళ్ల పంథా



ఇల్లెందు :ఈ సంస్థను కేంద్రంగా చేసుకుని స్థానికులు, స్థానికేతరులు ముఠాగా ఏర్పడి బొగ్గు లారీల నుంచి భారీగా వసూలు చేస్తూ నిత్యం రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. ప్రజాప్రతినిధుల అండతో ఎల్లప్పుడూ వీరి అక్రమం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతోంది. ఇల్లెందు సింగరేణి ఏరియాలో జేకే–5 ఉపరితల గని, కేఓసీలు ఉన్నాయి. ఈ రెండు ఉపరితల గనుల నుంచి నిత్యం వందల లారీల్లో బొగ్గును తెలం గాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తుంటారు. అయితే బొగ్గు ఎగుమతికి వచ్చే లారీలకు ఎక్కడ నుంచి ఎక్కడకు వెళ్లాలి? ఎక్కడ దిగుమతి చేయాలనే రూట్ పర్మిట్ పత్రాలను, టెండర్‌లో బొగ్గును కైవసం చేసుకున్న గుత్తేదారుల గుమస్తాలు లారీ యజమానులకు ఇస్తుంటారు. ఈ క్రమంలో వీరు గనుల వద్ద ఒక్కో లారీ నుంచి లోడింగ్ పేరుతో రూ. 500, గుమస్తా ఖర్చు రూ. 200, కిరాయిలో కమీషన్ నూటికి రూ. 4 దండుకుంటున్నారు. ఈ లెక్కన ఒక్కో లారీ నుంచి సుమారు రూ. 2 వేలు అక్రమంగా వసూలు చేస్తున్నారు. ఇలా ప్రతి రోజు వందల్లో బొగ్గు రవాణా చేసే లారీల నుంచి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నవారిపై మూడేళ్ల క్రితం లారీ యజ మానులు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు ఫిర్యాదు చేశారు. త్యం వందల లారీల్లో బొగ్గును తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తుంటారు. అయితే బొగ్గు ఎగుమతికి వచ్చే లారీలకు ఎక్కడ నుంచి ఎక్కడకు వెళ్లాలి? ఎక్కడ దిగుమతి చేయాలనే రూట్ పర్మిట్ పత్రాలను, టెండర్‌లో బొగ్గును కైవసం చేసుకున్నఆమె లారీ యజమానులు, కోల్ ట్రాన్స్‌పోర్టు వారితో సమావేశాలు నిర్వహించారు.

వసూళ్లు బంద్ చేయాలని హెచ్చరించారు. కొద్ది రోజులు దందా ఆపినప్పటికీ, వెంటనే దందా కొనసాగించారు. అయితే ఈ దందాలో కాలంతో సంబంధం లేకుండా కీలక ప్రజాప్రతినిధుల అనుచరులే ఉ ంటుండటం గమనార్హం. సింగరేణి డి బ్లాకు వద్ద బొగ్గు లారీల నుంచి లోడింగ్, ఇతర ఖర్చుల పేరుతో వసూళ్లు చేయడం నిబంధనలకు విరుద్ధం. వసూళ్లపై విచారణ చేపట్టి తగు చర్యలు చేపడుతాం.

# 108 అంబులెన్స్‌లు లేక ప్రజలకు ఇబ్బంది




వలిగొండ: ప్రజలకు అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించేం దుకు ప్రభుత్వం 108 వాహన సౌకర్యం కల్పించింది. ప్రమాదాలు జరిగినప్పుడు ఘటనా స్థలానికి వెళ్లి వారిని ఆసుపత్రికి తరలించడం, అవసరమైతే ప్రాథమిక చికిత్స అందించడం 108 అంబులెన్స్ వాహన ముఖ్య ఉద్దేశం. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలున్నాయి. సరిపడా అంబులెన్స్‌లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర చికిత్స కోసం వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ అం బులెన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. తొమ్మిది మండలాల్లో.. భువనగిరి, బీబీనగర్, తుర్కపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, మోత్కూర్, ఆలేరు, యాదగిరిగుట్ట మండలాల్లో మాత్రమే 108 అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంది. వలిగొండ, భూదాన్‌పోచంపల్లి, గుండాల, ఆత్మకూర్ (ఎం), మోటకొండూరు, అడ్డగూడూరు, సంస్థాన్‌నారాయ ణపురం, రాజపేట, బొమ్మల రామారం మండలాల్లో 108 వాహనాలు లేక అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు వాపోతున్నారు. వలిగొండ మండలానికి చెందిన అంబులెన్స్ కాలం చెల్లిన వాహనమని హైదరాబాద్‌కు తరలించారు. దాని స్థానంలో కొత్త అంబులెన్స్ వాహనం వస్తుందని సంబంధిత అధికారులు కాలం గడుపుతున్నారు. జిల్లాలో వలిగొండ పెద్ద మండలం కావడంతో ప్రమా దాల సంఖ్య ఎక్కువే. పాముకాటు, రోడ్డు ప్రమాదాలు, ప్రసవ సమయంలో గర్భిణులను ఆసుపత్రులకు తరలించడానికి రామన్నపేట, చౌటుప్పల్, భువనగిరి నుంచి అంబులెన్స్‌లు వచ్చే సరికి ఆలస్యమవు తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తొమ్మిది మండలాలకు 108 అంబులెన్స్ వాహనాలు లేకపోవడంతో జిల్లాలో ఉన్న ఎనిమిది అంబులెన్స్‌లపై భారం పడుతోందని వాహనాల సిబ్బంది చెబుతున్నారు. జిల్లాలో తొమ్మిది మండలాలకు అంబులెన్స్‌లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. అంబులెన్స్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదికలు పంపిం చాం. రెండు నెలల్లో సమస్య పరిష్కారమవుతుంది.

# కొత్త పంచాయతీలు.. ప్రగతికి దూరం

మహబూబ్‌నగర్ : ప్రజలకు పాలనను మరింత చేరువ చేసి పల్లె ప్రగతికి బా టలు వేసేందుకు ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని, పంచాయతీకి కార్యదర్శులను నియమించారు. ఇంతవరకు బాగానే ఉన్నా కొత్త పంచాయతీలకు వసతులు కల్పించటం, అభివృద్ధి పనులు చేపట్టటంపై దృష్టి సారించటం లేదు. నారాయణపేట జిల్లాలో 182 పంచాయతీలు ఉండగా నాలుగేళ్ల కిందట 98 కొత్తగా ఏర్పాటు చేశారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచా యతీలకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కింద, ప్రభుత్వ పాఠశాల భవనాల్లో సమావేశాలు నిర్వహించుకుంటున్నారు. మంజూరైన నిధులు నిర్వహణకే..: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టేందుకు ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, నీటి ట్యాంకర్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనేక పంచాయతీలు ఏడాది పాటు వచ్చిన అభివృద్ధి నిధులతో వాటి ని కొనుగోలు చేశారు. మరి కొన్ని పంచాయతీలు నెలనెలా వాయిదాలు చెల్లించే విధంగా పలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయాన్ని పొందారు. ప్రతి నెల వాయిదాలతో పాటు వాటి నిర్వహణ భారం సర్పంచులపై పడుతుంది. తండాలు, చిన్న పంచాయతీలకు వస్తున్న నిధుల నిర్వహణ ఖర్చు లకే సరిపోవటంతో అభివృద్ధి పనులు చేప్టలేక పోతున్నామని సర్పంచులు వాపోతున్నారు. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థికసంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు తప్ప ఇతర వనరుల్లేని చిన్న పంచాయతీలకు గరిష్ఠంగా ఈ నిధులతో ఏడాదికి వచ్చే నిధులలో ట్రాక్టర్, ట్రాలీ ట్యాంకర్ల నిర్వహణ, మల్టీపర్పస్ వేతనాలు, డీజిల్ ఖర్చు, ట్రాక్టర్ కిస్తులు, మరమ్మతు కోసం ఏడాదికి కనీసం ఆరేడు లక్షల ఖర్చు అవుతుంది. దీంతో ఇతర పనులు ఆశించిన రీతిలో చేయలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పంచాయతీలకు ఏడాదికి రూ.ఆరు లక్షలు మాత్రమే మంజూరవుతున్నాయి. మద్దూరు మండలంలోని భీంపూర్‌లో చిన్నగదిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అచ్చంపల్లిలో నిధుల కొరతతో గ్రామంలో వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలకు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఇటీవల 28 కొత్త పంచాయతీ భవనాలు మంజూరైయ్యాయి. పనుల ప్రారంభం కావలసి



ఉంది. కొత్తపల్లి మండలంలోని ఎక్కామేడ్‌లో కాల్వలు లేక రోడ్లపై మురుగు పారుతుంది. వీధి రహదారులు అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో భవనం లేక గుడి దగ్గర సమావేశాలు నిర్వహించుకుంటు న్నారు. కొత్తగా ఏర్పాటైన సమిస్తాపూర్ అద్దె భవనం లేక చెట్ల కింద సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోస్గి మండలంలోని అప్పాయిపల్లి, కుమ్మరికుంటతండా, పీసీ తండా, సారంగరావుపల్లి కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లో భవనాలు లేక చెట్లకింద, పాఠశాల భవనాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో కాల్వలు లేక రోడ్లపై మురుగు నీరు పారుతోంది. దామరగిద్ద మండలంలోని యల్సన్‌పల్లి, చాకల్‌వానిపల్లి, ముస్తాపేట్ గ్రామాల్లో పంచాయతీ భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆయా గ్రామాల్లో నిధుల కొరతతో ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. కొత్తగా ఎన్నికైన పంచాయతీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్నిక ల్లో పోటీ చేసి సర్పంచిగా ఎన్నికయ్యాను. గ్రామానికి వచ్చిన నిధులతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేశాం. పంచాయతీకి వచ్చిన నిధులు నిర్వహణ ఖర్చులకే సరిపోతున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. గ్రామంలో అనేక విధుల్లో మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కొత్త పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.మా గ్రామం కొత్తగా పంచాయతీ చేయటంతో ఎంతో సంతోషించాము. నాలుగేళ్లు గడిచినా ప్రత్యేక నిధులు లేక అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. గ్రామంలో ఒక్క కాల్వ లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపై పారుతుంది

# గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి సీపీఐ(ఎం)

బోధన్:తరాలు మారినా పేదల బతుకులు మారలేవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. 50 ఏండ్లుగా పేదలు కిరాయి ఇండ్లల్లోనే నివసిస్తున్నారని, పాలకులు వారికి కనీసం 120 గజాల ఇంటి స్థలం కేటాయించకపోవడం దారుణమని అన్నారు. నెహ్రూనగర్‌లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్‌లో చేపట్టిన భూపోరాట కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. గుడిసెలు వేసుకున్న పేదలతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు నిలువ నీడ కల్పించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి పేదలు సుమారు 50 ఏండ్ల నుంచి అద్దె ఇండ్లల్లో ఉండి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిగా పనులు లేక ఇంటి కిరాయి చెల్లించలేక పిల్లలను సైతం సరిగ్గా చదివించలేకపోయారని చెప్పారు. దీనికి తోడు పెట్రో, వంట గ్యాస్ ధరల పెరుగుదలతో నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయని దీంతో బతకడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల మీద ధరలు పెంచుతూ మరింత భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం గ్యాస్ బండ ధర రూ.410 నుంచి 1220 రూపాయల వరకు పెంచడంతోపాటు డీజిల్, పెట్రోల్ , కూరగాయలు, పప్పులు ఉప్పులు నూనె కారం ధరలు పెంచుతూ పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



పెద్దలకు రాయితీలు కల్పిస్తూ పేదలపై భారాలు మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ గుడిసె వాసులకు అండగా ఉంటామని చెప్పారని, గుడిసెలు తొలగించొద్దని తహసీల్దార్‌ను ఫోన్‌లో ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. దీంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఐద్వా జిల్లా కార్యదర్శి సబ్బని లత, సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఏశాల గంగాధర్, ఫారూఖ్ మన్సూర్, గంగామణి, జరీనా యాస్మిన్ రాజు ఉన్నారు.

# ధర కోసం ఎన్నాళ్లీ ఎదురుచూపులు..?



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా బేల మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన శుభంఖోడే అనే రైతు 8 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. 80క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు అవసరాల కోసం 20క్వింటాళ్లు మాత్రమే విక్రయించారు. మిగతా 60క్వింటాళ్ల పత్తిని ఇంట్లోనే నిల్వ చేశారు. ధర పెరుగుతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ మొదట్లో ఉన్న ధర కూడా రానురానూ మరింత దిగజారుతుండటంతో ఆందోళన చెందుతు న్నారు. జైనథ్ మండల కేంద్రానికి చెందిన ఆశన్న నాలుగెకరాల్లో పత్తి సాగుచేశారు. 40క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు క్వింటాల్ పత్తి కూడా మార్కెట్‌కు తీసుకెళ్లలేదు. ధర పెరుగుతుందనే ఆశతో పత్తి మొత్తాన్ని ఇంట్లోనే నిల్వ ఉంచారు. ఇలాంటి రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉన్నారు. ధర పెరుగుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ, ధర పెరగకపోగా.. మరింత తగ్గుతుండటంపై ఆందోళన చెందుతు న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతుల అవస్థలు తీరడం లేదు. మార్కెట్‌లో ధర పెరగకపోవడంతో పండించిన పత్తి పంటను ఇంట్లోనే నిల్వ చేసుకుం టున్నారు. పంట కాలం పూర్తయినా ఇంకా విక్రయించే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. మార్కెట్ ప్రారంభంలో క్వింటాల్‌కు రూ.8300వరకు పలికిన ధర తాజాగా క్వింటాల్‌కు రూ.7300కి పడిపోయింది. దీంతో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుకు రావడం లేదు. మరోపక్క వాణిజ్య కొనుగోళ్లు చేపడతామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పూర్తిగా చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ కేంద్ర ప్రభుత్వం పత్తి సేకరణకు నిదులు తగ్గించింది. ప్రయివేటు వ్యాపారులతో సమానంగా ధర నిర్ణయిస్తూ రైతులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. ఈ ఏడాది కనీసం కిలో పత్తి కూడా సదరు సంస్థ కొనుగోలు చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క కిందటేడాది పత్తి మొత్తం విక్రయించిన తర్వాత క్వింటాల్‌కు రూ.10,300వరకు ధర ఉండటంతో రైతులు అదే ఆశతో ఉన్నారు. ఈ ఏడాది కూడా సీజన్ చివరలో పత్తి ధర రూ.10వేల వరకు పెరుగుతుందనే నమ్మకంతో ఉన్నారు. నెలల తరబడి క్వింటాళ్ల కొద్దీ పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. కానీ అధికారవర్గాలు మాత్రం ధర పెరిగే అవకాశం లేదని చెబుతున్నారు.

# నియంత్రికలు కాలుతున్నాయ్!



కొత్తకోట:వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా కారణంగా ఏటా విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. యాసంగి వచ్చిందంటే ఇటు కరెం టు సమస్యలతో రైతులు కంటతడి పెడుతున్నారు. వోల్టేజీ, సరఫరాలో తేడాలు, సామర్థ్యానికి మించి మోటార్ల వినియోగం వంటి సమస్యలతో నియంత్రికలు కాలిపోతున్నాయి. మరోవైపు నియంత్రికలకు సరైన ఎర్తింగ్ లేక పోవడం, లూజ్‌లైన్లు వంటి కారణాలతో ఇవి తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. సరఫరాలో ఇబ్బందులు కలగడంతో ఆభారం నియంత్రికలపై పడుతోంది. జిల్లా వ్యాప్తంగా 56,738 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. యాసంగిలో సాగు ఎక్కువగా బోరు బావులపైనే ఆధార పడి ఉండడంతో వినియోగం పెరిగి నియం త్రికలపై అదనపు భారం పడడంతో అవి తరచూ కాలి పోతున్నా యి. వాటిని తీసుకురావడం, కొత్తవి తీసుకెళ్లడం, రైతులకు భారంగా మారింది. మరమ్మతులకు గురైన వాటిని పొలాల నుంచి తరలించే బాధ్యతను విద్యుత్తు శాఖనే చేపట్టాలని విద్యుత్తు నియంత్రణ మండలి ఆదేశాలు జారీ చేసింది. దీనికోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేశారు. అధికారులు పట్టించుకోవడం లేదు. నియంత్రిక పరిధిలోని రైతులే చందాలు వేసుకొని రవాణా, ఇతర ఖర్చులు భరిస్తూ మరమ్మతులు చేయించు కుంటున్నారు. దీని వల్ల సుమారు రూ.2 వేలకు పైగా ఖర్చు అవుతోందని చెబుతున్నారు. నియంత్రిక మరమ్మతు చేస్తే విద్యుత్తు శాఖకు రూ.10 వేలు ఖర్చు అవుతుంది. ఒక నియంత్రిక మరమ్మతు చేస్తే తిరిగి 6 నెలల వరకు మరమ్మతుకు రాదని చెబుతున్నప్పటికీ తరచూ అవి కాలి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. జిల్లా వ్యాప్తంగా 100 కేవీ, 63 కేవీ, 25 కేవీ నియంత్రికలు మొత్తం 18 వేలు ఉండగా వాటి మరమ్మతులకు కేవలం రెండు కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నాయి. గత జనవరి, ఫిబ్ర వరిలో నెలకు వందకు పైగా నియంత్రికలు కాలి పోయాయి. జనవరి తరువాత విద్యుత్తు వినియోగం పెరగడం వల్ల ఇదే నెలల్లో నియంత్రికలు మరమ్మతులకు వెళ్తుంటాయి. వీటిని బాగు చేసేందుకు వనపర్తి, పట్టణంతో పాటు కొత్తకోటలో ఉప కేంద్రం ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మోటార్లన్నీ ఈకేంద్రాల్లోనే మరమ్మతులు చేయించుకోవాల్సి ఉంటుంది. వినియోగం పెరిగి నియంత్రికలు మరమ్మతుకు వస్తున్నాయి. ఈ ఏడాది వాటి సంఖ్య నెలకు 80కి మించి ఉండడం లేదు. రైతులకు ఇబ్బంది కలగకుండా 2 శాతం నియంత్రికల్ని అందుబాటులో ఉంచుతు న్నాం. నియంత్రికలు కాలి పోకుండా వాటి సంఖ్యను పెంచాం. రైతుల వద్దకు వెళ్లి నియంత్రికలు తీసుకు వచ్చేందుకు సరైన వాహనాలు లేక పోవడం, జాప్యం జరగడం వంటి సమస్యల్ని అధిగమించేందుకు రైతుల్నే వాటిని మరమ్మతు కేంద్రాలకు తీసుకు రమ్మంటున్నాం. బ్యాంకు ఖాతా వివరాలు ఇస్తే రూ.700 ఖర్చు ఖాతాలో జమచేస్తాం. కాని రైతులు అలా చేయడం లేదు.

# ఏళ్లుగా నిర్మాణం.. ఎప్పటికో సంపూర్ణం


తాండూరు:తాండూరుకు వాయు కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు చేపడుతున్న బైపాస్ రోడ్డు (రెండు వరుసల) పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. తాండూరులో నాపరాళ్లు, సుద్ద, లేటరైట్ గనులు, పాలీష్ యూనిట్లతో పాటు సిమెంటు కర్మాగారాలకు తాండూరు మీదుగానే నిత్యం వేల కొద్ది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. దీంతో ప్రాణ వాయువు కాలుష్య కారకంగా మారి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పట్టణం వెలుపలి నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిర్ణయించింది. రెండు వరుసల రహదారి కోసం యాలాల మండలంలో 55.01 ఎకరాలు, తాండూరు మండలంలో 44.27 ఎకరాలతో కలిప 99.28 ఎకరాల భూమిని సేకరించారు. గౌతాపూరు నుంచి అంతారం వరకు కల్వర్టుల నిర్మాణం పూర్తి చేసి కంకర పరిచారు. అంతారం నుంచి రాజీవ్ స్వగృహ వరకు ఎత్తు పల్లాలను సవరించి మట్టిని పోశారు. రాజీవ్ స్వగృహ నుంచి ఓరైతుకు చెందిన మామిడి తోట వరకు తారు రోడ్డును వేశారు. మామిడి తోటను తొలగించి రోడ్డు వేసే పనులు జరగాల్సి ఉంది. సదరు రైతు పరిహారం తక్కువగా ఉందని పేర్కొంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆగిపోయాయి. బైపాస్ రోడ్డు మార్గంలోని బామ్లానాయక్ తండా సమీపం రైల్వే ట్రాక్‌పై నుంచి హైలెవెల్ వంతెన నిర్మాణం జరగాల్సి ఉంది. గౌతాపూరు నుంచి అంతారం వరకు 9 కిలో మీటర్ల పొడవునా పరిచిన కంకరపై



తారు వేయాల్సి ఉంది. అసంపూర్తిగా ఉన్న రెండు కల్వర్టులను పూర్తి చేయాలి. అంతారం రోడ్డు దాటగానే పేల్చేసిన రాళ్లగుట్టను తొలగించాలి. మహబూబ్‌నగర్ వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే లారీల రాకపోకలు సాగించడానికి అనుకూలంగా మట్టి రోడ్డును తారుగా మార్చాలి. అసంపూర్ణంగా ఉన్న కోకట్ వంతెనతో పాటు కల్వర్టులను పూర్తి చేయాలి. గౌతాపూరు నుంచి కేసీఆర్ నగర్ వరకు 9 కిలో మీటర్ల రోడ్డును తారుగా మార్చే పనులను త్వరలోనే చేపడతాం. గుత్తేదారు ప్రస్తుతం కోకట్ వైపు నుంచి రసూల్ పూర్ వరకు రోడ్డుపై కంకర పరచడానికి ముందు మట్టిని పోసే పనులు చేస్తున్నారు.

# ప్రైవేట్ వాహనాదారుల ఇష్టారాజ్యం


నార్నూర్,: గ్రామీణ యువత జీవనోపాధి కోసం ఎక్కువగా ప్రైవేట్ వాహ నాల డ్రైవర్లుగా మారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలను నడపడంతో ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపో వడంతో ప్రమాదాల బారిన పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. వాహన పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటో, జీపు, టాటామ్యాజిక్, టాటాఏస్ తదితర వాహనాలను నడుపుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర నష్టం చవి చూడాల్సి వస్తున్నది. ఇక జీపులో సీటు కెపాసిటీ ఏడుగురు, చిన్న ఆటోలో నలుగురు, పెద్ద ఆటోలో ఏడుగురు, టాటా మ్యాజిక్‌లో ఏడుగురు ప్రయాణించాలన్న నిబంధన ఉంది. అందుకు విరుద్ధంగా 20మందికి తగ్గకుండా ప్రయాణికులను ఎక్కించుకొని నడుపుతున్నారు.



వ్యవసాయానికి వాడాల్సిన ట్రాక్టర్లను సైతం పంట పొలాల్లో పని చేసే దినసరి కూలీలను తరలించేందుకు వినియోగించడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలూ లేకపోలేదు.

# పంట ఉత్పత్తుల నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఆదిలాబాద్ : రైతన్నలకు గోదాముల గోస తీరింది. రాష్ట్ర సర్కారు పం ట ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి శాశ్వత పరిష్కారానికి అదనంగా గోదా ములను నిర్మించింది. ఆదిలాబాద్ జిల్లాలో 30 గిడ్డంగులు అందు బాటులో ఉండగా.. వాటిలో 24,460 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఐదేండ్ల కిత్రం రాష్ట్ర సర్కారు రూ.22.50 కోట్లతో 45 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల తొమ్మిది గిడ్డంగులను నిర్మించింది. నిర్మల్ జిల్లాలో 25,420 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉండగా.. తాజాగా రూ.42 కోట్లతో 70 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తు న్నది. కాగా.. ఇంతకుముందు రైతన్నలు పంట ఉత్పత్తులను ఇండ్లు, ఆరుబయట నిల్వ చేసి ప్రకృతి వైపరీత్యాలతో నష్టపో యేవారు. ఫంక్షన్, కమ్యూనిటీ హాళ్లు, ప్రైవేట్ గోదాములకు అద్దె చెల్లించి నిల్వ చేసుకునే వారు. గోదాముల నిర్మాణాలతో ఈ బాధలకు చెక్ పడింది. ఇంకా.. పంటలకు మార్కెట్‌లో ధర లేనప్పుడు రైతుబంధు పథకం కింద అన్నదాతలు తమ పంట ఉత్పత్తులను నిల్వ చేసి 75 శాతం లేదా రూ.2 లక్షల వరకు రుణం తీసుకునే అవకాశాన్ని కూ డా సర్కారు కల్పించింది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం సీడబ్ల్యూసీ, ఎఫ్‌సీఐలకు చెందిన 30 గిడ్డంగులు అందుబాటులో ఉండగా.. వాటిలో 24,460 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఐదేళ్ల క్రితం ప్రభుత్వం నా బార్డు నిధుల ద్వారా జిల్లావ్యాప్తంగా రూ.22.50 కోట్లతో 45 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మరో తొమ్మిది గోదాములు నిర్మించింది. ఇచ్చోడ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో 2,500, నార్నూర్‌లో రూ.3 కోట్లతో 5 వేలు, బేలలో రూ.3 కోట్లతో 5 వేలు.. బోథ్‌లో రూ.3 కోట్లతో 5 వేలు.. తలమడుగులో రూ.3 కోట్లతో 5 వేలు.. తాంసి మండలంలోని బండల నాగాపూర్‌లో రూ.3 కోట్లతో 5 వేలు.. ఇంద్రవెల్లి మండలం ధనోరాలో రూ.3 కోట్లతో 5 వేలు, గుడిహత్నూర్ మండలం కొల్హారిలో రూ.3 కోట్లతో 5 వేలు.. ఉ ట్నూర్‌లో రూ.3 కోట్లతో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలు చేపట్టింది. పూర్తయ్యాయి. కాగా.. రైతుబంధు పథకంలో భాగంగా నిల్వ చేసిన పంట ఉత్పత్తుల ద్వారా75 శాతం రుణం తీసుకునే అవకాశం ఉందని ఆదిలాబాద్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. నిర్మల్ జిల్లావ్యాప్తంగా పంట ఉ త్పత్తులను నిల్వ చేసుకోవడానికి 25,420 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే ఇప్పటివరకు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర అవతరణ అనంతరం దాదాపు రూ.42 కోట్లతో 70 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తున్నది. మొట్ట మొదట లక్ష్మణచాంద మండలంలోని బోరిగాం గ్రామ సమీపంలో రూ.30 కోట్ల 20 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములను నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం పదెకరాల స్థలాన్ని కేటాయించగా.. పనులు శర వేగంగా సాగుతున్నాయి. వీటిని నాలుగు యూనిట్లుగా నిర్మిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగులశాఖ



ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ గోదాములు అందుబాటులోకి వస్తే శాశ్వత పరిష్కారం లభించనున్నది. నిర్మల్ జిల్లా మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములు పూర్తికాగా.. అందు బాటులోకి వచ్చాయి. 12 చోట్ల గోదాముల నిర్మాణాలు పూర్తి చేశారు. ఒక్కో గోదాం 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించారు. ఒక్కో గోదాంనిర్మాణానికి దాదాపు రూ.3.50 కోట్లను కేటాయించారు.

# పనులు చేసే నాయకులకే ప్రజల మద్దతు

మంచిర్యాలటౌన్, : ప్రజల అవసరాలను తెలుసుకుని పనులు చేసే నాయకులకే జనం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు.మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు మజీద్‌వాడలో కౌన్సిలర్ సుదమళ్ల హరికృష్ణతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనా విధానమే కారణమని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనల్లో నుంచి పుట్టుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే అద్భుతంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, కంటివెలుగు, కేసీఆర్ కిట్, ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్, కేజీ టూ పీజీ ఉచిత విద్య, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తదితర కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీలో అన్ని వార్డులకూ సమ ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, తమ పార్టీ కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ వార్డు అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు పనిగట్టుకుని బద్నాం చేసే పనిలో నిమగ్నమయ్యారని, వారికి ఏది చేసినా నచ్చడం లేదని, వారికి అభివృద్ధి చేయడం ఇష్టం లేనట్లున్నదని ఎద్దేవా చేశారు.

# వ్యాపారుల మాయాజాలంతో పత్తి రైతు చిత్తు!

ఆదిలాబాద్:తెల్ల బంగారంగా పేరొందిన పత్తి పంటకు ప్రసిద్ధి పొందిన ఆదిలాబాద్ జిల్లా రైతులకు కష్టం తప్పడం లేదు. ధరలో పెరుగుదల లేక నష్టమే మిగులుతోంది. అమ్మకానికి పత్తి రావడమే గగనం అనుకుంటే వచ్చిన దానికి సరైన ధర లభించడం లేదు. ముందు నుంచి ధర నిర్ణయంలో వ్యాపారులందరిదీ ఒక మాటగా చెలామణి అవుతోంది. తాజాగా క్వింటాలుకు రూ.7,555 ధర నమోదు కాగా గతేడాది మార్చి 2న రూ.9,500గా నమోదైంది. ఏటికేడు ధరలు పెరగాల్సింది పోయి ఏకంగా క్వింటాలుకు రూ.1,945 కోతపడటం విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఏడాది అక్టోబరు 14న కొనుగోళ్లు ప్రారంభమైన రోజు కూడా అప్పటి కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగు రామన్నల సూచనలతో 8 శాతం తేమను పరిగణనలోకి తీసుకొని క్వింటాలుకు రూ.8,300 చెల్లించడానికి వ్యాపారవర్గం ముందుకొచ్చింది. ఆ రోజు నమోదైన తేమను మినహాయిస్తే రూ.7 వేల వరకే ధర లభించింది. మూడేళ్ల కిందట భారత పత్తి సంస్థ(సీసీఐ) కొనుగోళ్లు చేసినప్పటికీ రైతులకు కొంత మేలు జరిగింది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం మద్దతు ధర రూ.6,025, ఈ ఏడాది రూ.6,380 నిర్ణయించింది. మద్దతు ధరకంటే ఎక్కువనే ప్రైవేటులో ధర నమోదవుతోంది. వాణిజ్య కొనుగోళ్లకు సీసీఐ డిసెంబరు 20 నుంచి ముందుకొచ్చినా వ్యాపారులతో పోటీపడటం లేదు. ఫలితంగా వ్యాపారులు నిర్ణయించిందే ప్రామాణికమవుతోంది. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారుల చేతిలో పత్తి రైతు చిత్తవుతూనే ఉన్నాడు. ఇదంతా తెలిసినా భాజపా, భారాస నేతలు



పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు అఖిలపక్ష రైతు సంఘం, వామపక్ష రైతు సంఘాలు మినహాయిస్తే మిగిలిన ప్రధాన పార్టీలు వ్యాపారుల సిండికేట్ నిర్ణయాన్ని ప్రశ్నించకపోవడం వారికి కలిసొస్తోంది. మూడు రోజుల కిందట అదనపు పాలనాధికారి నటరాజ్ ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని వాహనాల్లో వచ్చిన పత్తి తేమను పరిశీలిస్తున్న చిత్రమిది. తేమశాతం 8 కంటే ఎక్కువగా ఉండటం లేదు. కానీ వ్యాపారులు ఎక్కువే ఉందని చూపిస్తున్నారు. కొనుగోళ్లు ప్రారంభమైన అక్టోబరు 14న తేమ అధికంగా ఉందనే కారణంతో వ్యాపార వర్గం క్వింటాలుకు రూ.8,300 ధర నిర్ణయించింది. ఆపైన తేమ వచ్చిన ప్రతి పాయింట్‌కు రూ.83 చొప్పున కోత వేసింది. ఇప్పుడు 8 తేమకు కనీసం రూ.8,300 సైతం చెల్లించడానికి ఇష్టపడని వ్యాపారులు అంతకంటే తక్కువ వస్తే బోనస్ ఇవ్వాల్సి ఉంటుంది కాబట్టి రైతులను మోసం చేస్తున్నారు.

# కళ్లముందే ఆక్రమణ.. అధికారుల కాలయాపన!

సంగారెడ్డి: ఇతరాలకు వాడితే తక్షణం చర్యలు తీసుకునే బాధ్యత అధికారులదే. నీటి వనరులకు విఘాతం కలిగించేలా చూసినా ఇదే పరిస్థితి. గరిష్ఠ నీటినిల్వ స్థాయి (ఎఫ్‌టీఎల్) పరిధిలోనూ నీళ్లు లేనప్పుడు పంటలు సాగు చేయాలి. ప్రవాహానికి అడ్డంకులు కల్పించొద్దు. అయితే హత్నూర మండలం ముచ్చర్లలో అసైన్డుతో పాటు, నీటి వనరుకు విఘాతం కలిగించేలా పనులు చేస్తున్నా అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. ముచ్చర్ల పరిధి సర్వే సంఖ్య 98లో 168 ఎకరాల భూమి ఉంది. దీనిలో 49 ఎకరాలను టీఎస్ఐఐసీకి కేటాయించారు. గతంలో కొంత భూమిని తమకు కేటాయించడంతో 86 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. ప్రధాన రహదారి నుంచి రైతులు ఈ భూముల మీదుగా వెళ్లడానికి కాలిబాట ఉండేది. నక్షబాట మరోవైపు ఉంది. ఇటీవల కొందరు ఈ అసైన్డు భూముల్లో నుంచి దాదాపు 40 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ విషయాన్ని అప్పుడే స్థానిక తహసీల్దారు పద్మావతితో పాటు రెవెన్యూ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లగా.. సర్వే చేసి వాస్తవాలను గుర్తిస్తామన్నారు. అసైన్డు భూమిలో రోడ్డు వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు అలాంటిదేమీ జరగలేదు. దీంతో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతున్నారు. గతంలో వేసిన రహదారిని మరింత బాగా విస్తరించే పనిలో వారు నిమగ్నమయ్యారు. సాగు చేయలేదని చాలా మంది రైతుల నుంచి అసైన్డు భూమిని అధికారులు వెనక్కి తీసుకుంటున్నారు. కానీ ఇక్కడ దర్జాగా తమ సొంత



అవసరాలకు కొందరు అసైన్డును ఆక్రమించి రోడ్డు వేసినా ఇప్పటికీ ఏ చర్యలూ లేకపోవడం గమనార్హం. ఈ అంశాలపై స్థానిక తహసీల్దారు పద్మావతిని వివరణ అడిగేందుకు పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. నాగేటికుంట అలుగు వద్ద కొన్ని పైపులను ధ్వంసం చేయడంతో పాటు దాని పక్క నుంచే రోడ్డు నిర్మాణం చేపట్టిన విషయాన్ని నీటిపారుదల శాఖ డీఈ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా.. తమకు ఇప్పటి వరకు ఈ విషయమై ఫిర్యాదు చేయలేదన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలోనూ సాగేతర పనులేవీ చేయకూడదన్నారు. చెట్లను నరికి భూములను చదును చేస్తున్నారనే విషయం తెలియదన్నారు. సిబ్బందిని పంపి క్షేత్రస్థాయిలో పరిశీలించాక స్పందిస్తామన్నారు.

# నిధులు మంజూరు.. తీరేనా ఇబ్బందులు?



ఆదిలాబాద్: జైనథ్ మండలం తరోడ వద్ద వంతెన కుంగి ప్రమాదకరంగా మారడంతో తాత్కాలికంగా అక్కడ వాగులోంచి రాకపోకలు సాగుతుండగా అక్కడే కల్వర్టు నిర్మించి మరో దారి నిర్మించనున్నారు. ఇందుకు రూ.39 లక్షలు కేటాయించారు. ప్రస్తుతానికి కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళుతున్నా భారీ వాహనాలు రాకపోకలకోసం ప్రత్యేక నిధులు కేటాయించి దారిని ఏర్పాటు చేయనున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్, ఇతర ప్రాంతాల నుంచి బేల, జైనథ్‌ల మీదుగా వస్తున్న లారీలు, ఇతర భారీ వాహనాలు జైనథ్ మండలం నిరాల, అడ, ఆదిలాబాద్ గ్రామీణ మండల అర్లి(బి), లాండసాంగ్వి మీదుగా ఆదిలాబాద్‌కు చేరుకుంటున్నాయి. రోడ్డు పాడవుతోందని, ప్రమాదాలు జరుగుతాయని ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకుంటుండటంతో వాహనాల రాకపోకలకు ఇక్కట్లు ఏర్పడుతున్నాయి. వంతెన ఏర్పాటు, తాత్కాలిక రహదారి అత్యవసరంగా మారింది. జాతీయ రహదారి కావడంతో నిత్యం మహారాష్ట్ర నుంచి జైనథ్, బేల మీదుగా ఆదిలాబాద్‌కు వందలాది లారీల రాకపోకలు సాగుతుంటాయి. మహారాష్ట్రలోని పాంఢ్రకవడ ప్రాంతానికి సైతం ఇదే దారి మీదుగా వస్తూ జైనథ్ మండలం భోరజ్ వద్ద నుంచి వాహనాలు పెన్‌గంగ వైపు వెళతాయి. జైనథ్, బేల మండలాల పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని ప్రయాణికులు బస్సుల్లో ఆదిలాబాద్ రావాలంటే ఇదే ప్రధాన రహదారి. ఇక్కడి వారికి బంధుగణం ఎక్కువగా మహారాష్ట్ర నుంచి బస్సులు ఎక్కువగా వస్తుండగా, ఇక్కడి ఆర్టీసీ సైతం మహారాష్ట్రలోని చంద్రపూర్ వంటి ప్రాంతాలకు నిత్యం బస్సులు నడుపుతోంది. అందుకే తరోడ వంతెన కీలకంగా మారింది. వంతెన కుంగి ప్రమాదకరంగా మారడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కుంగిన వంతెనపై నుంచి భారీ వాహనాల రాకపోకలు సాగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జాతీయ రహదారి అధికారులు, ఇంజినీరింగ్ నిపుణులు వచ్చి నమూనాలను సేకరించారు. అన్నీ పరీక్షించిన అధికారులు వంతెనపైన భారీ వాహనాల ప్రయాణం ప్రమాదకరమని తేల్చారు. వంతెన పక్కనే ఉన్న తరోడ వాగులో ఇప్పటికే మొరం వేయడంతో కార్లు, ఇతర వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అదేదారి పక్క నుంచి భారీ వాహనాలు సైతం వెళ్లేలా వాగులో పైపులు వేసి, పైన సిమెంటు కంకర నిర్మించి తాత్కాలిక రహదారి (కల్వర్టు)ని అందుబాటులోకి తేనున్నారు. ఇందుకు రూ.39 లక్షలు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక వంతెన పూర్తయితే భారీ వాహనాల రాకపోకలు మొదలవుతాయి. అయితే అది ఎండాకాలం వరకు నెట్టుకురావచ్చు. వర్షాలు ప్రారంభమైతే అప్పుడు ఏం చేయాలనే దానిపై అధికారుల్లో సందేహం నెలకొంది

# లక్ష్య సాధన చేరువయ్యేనా..



మెదక్:మెదక్ మండలంలో 19 గ్రామపంచాయతీల్లో 613 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. 510 సంఘాలకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ముందుగా రూ.19.31 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఆ తర్వాత రూ.21.83 కోట్లకు, మూడో సారి రూ.24.16 కోట్లకు పెంచారు. ఇప్పటి వరకు రూ.22 కోట్లు అందజేశారు. పాపన్నపేట మండలంలో 850 సంఘాలకు రూ.42.70 కోట్లు లక్ష్యం. రూ.38.96 కోట్లు, ఆ తర్వాత రూ.45.90 కోట్లకు పెంచి చివరకు రూ.42.70 కోట్లు రుణంగా ఇవ్వాలని స్పష్టంచేశారు. ఇప్పటి వరకు 524 సంఘాలకు రూ.35.98 కోట్లు అందజేశారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు అందజేస్తోంది. ఏటా లక్ష్యాన్ని నిర్దేశిస్తూ చేరుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తుండగా, ఆ దిశగా పంపిణీ చేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు, మూడు సార్లు లక్ష్యాన్ని పెంచారు. మరో 28 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో లక్ష్య సాధనకు సిబ్బంది మల్లగుల్లాలు పడుతున్నారు. జిల్లాలో 13,000 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. అర్హత ఉన్న వారికి రుణాలు ఇస్తున్నారు. వ్యాపార విస్తరణకు, కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. కొత్త వాటికీ ఆరు నెలలు కాగానే అందిస్తున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 11,339 సంఘాలకు రూ.584.80 కోట్ల రుణాలు బ్యాంకు లింకేజీ ద్వారా ఇవ్వాలన్నది లక్ష్యం. ఇప్పటి వరకు 8,023 సంఘాలకు రూ.497.48 కోట్లు అందజేశారు. ముందుగా రూ.392 కోట్లను ఇవ్వాలని నిర్ణయించగా, గతేడాది నవంబరు, ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోమారు పరిమితి పెంచారు. ఈ మేర మొత్తం రూ.584.80 కోట్లకు చేరింది. ఇప్పటివరకు 85 శాతం మేర పంపిణీ పూర్తయింది. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు శతశాతం చేరువ కావాలంటే పెంచిన పరిమితి అడ్డంకిగా మారిందని క్షేత్రస్థాయి సిబ్బంది వాపోతున్నారు. సెర్ప్ నుంచే నేరుగా సదరు ఆదేశాలు రావడం గమనార్హం. కొత్తగా సంఘాలు ఏర్పాటు చేసినా వాటి అర్హతకు నిబంధనల ప్రకారం ఆరు నెలల గడువు అవసరం. దీంతో ఈ సారి అర్హత దక్కించుకోలేకపోయాయి. లక్ష్య సాధనకు చాలా చోట్ల సంఘాల సభ్యులను నగదు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తుండగా, మరికొన్ని చోట్ల మనుగడలో లేని వాటి వివరాలు సేకరించి పొదుపు చేపట్టేలా యత్నిస్తున్నట్లు సమాచారం. స్వయం సహాయక సంఘాల మహిళలు మొత్తుకుంటున్నా.. చేసేదేమీ లేక రెండోసారి ఇచ్చేస్తున్నారు. 2019 నుంచి తీసుకున్న మొత్తంపై వడ్డీ తిరిగి రాకపోవడంతో అంతగా ఆసక్తి చూపడం లేదు. ఈ విషయమై డీఆర్డీవో ఏపీడీ భీమయ్యను వివరణ కోరగా.. పరిమితి రెండు సార్లు పెరిగిందని, ఎవరికీ అదనంగా రుణం ఇవ్వడం లేదని చెప్పారు.

# కష్టాలు తీర్చేందుకు క్లస్టర్ల పెంపు..


ఆదిలాబాద్ వ్యవసాయం, బెజ్జూరు : రైతులకు వ్యవసాయ సూచనలు, సలహాలు అందించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం సాగు విస్తీర్ణం మేరకు క్లస్టర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. అప్పట్లో ఉన్న సాగు భూమి లెక్కల ఆధారంగా అయిదువేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించారు. ప్రభుత్వం సాగు నీటి వసతి కల్పించడం, పెట్టుబడి సాయం అందించడంతో గతంతో పోలిస్తే విస్తీర్ణం భారీగా పెరిగింది. కానీ క్లస్టర్లను పెంచకపోవడం, సిబ్బందిని నియమించకపోవడంతో ప్రస్తుతం పని చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులకు పనిభారం పెరిగింది. అదనంగా వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాల వారీగా ప్రస్తుతం సాగయ్యే విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి జిల్లాలో అదనంగా మరో 48 క్లస్టర్లు అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఉమ్మడి జిల్లాలో 17.79 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. రైతులకు సంక్షేమ పథకాలు చేర దానికి ప్రభుత్వం క్లస్టర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది. సిబ్బందిని నియమించి, రైతు వేదికలను నిర్మించారు. రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు, పంటల సమగ్ర సర్వే, ఇతర పనులు క్లస్టర్ల పరిధిలో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారులే చేయాల్సి ఉంది. ప్రతి రోజు క్లస్టర్ పరిధిలో ఉండే గ్రామాన్ని సందర్శించి, అవగాహన కార్యక్రమాలు, సాగు సలహాలు, సూచనలు చేయాల్సి ఉంటుంది. ప్రారంభంలో రెవెన్యూ లెక్కల ఆధారంగా క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైతు వారీగా ఏయే పంటలు, ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనే సమాచారం సేకరించడంతో జిల్లాల వారీగా సాగు లెక్కలు పక్కాగా తేలాయి. ఈ లెక్కన అదనంగా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టా, పోడు, ఇతర భూములను కూడా పరిగణనలోకి తీసుకుంటే



కొంత మంది ఏఈఓల పరిధి పది వేల ఎకరాలు దాటుతోంది. రైతుల వారీగా సమగ్ర సర్వే వానాకాలం, యాసంగి సీజన్ల వారీగా చేయాల్సి ఉంది. కొంత మందికి వేల ఎకరాలు ఉండటంతో పనిభారం ఎక్కువ అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు బెజ్జూరు మండలం ఊట్సరంగపల్లి, కాగజ్‌నగర్ మండలంలోని మాలిని, కాగజ్‌నగర్ తదితర క్లస్టర్ల పరిధిలో 13 వేల ఎకరాలకు పైగా సాగు విస్తీర్ణం ఉంది. ఇదే పరిస్థితి ఉమ్మడి జిల్లాలోని అనేక క్లస్టర్లలో నెలకొంది. ప్రతి సీజన్‌లో రైతుల వారీగా సాగు చేసే పంటల వివరాలను పంట పొలం వద్దకు వెళ్లి ట్యాబ్‌లో నమోదు చేయాల్సి ఉంది. రైతుబంధు దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. రైతుబీమాలో భాగంగా బీమా పరిహారం అందేలా చూడాలి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ఖాతాలో రైతులకు డబ్బులు జమ కాకపోతే పరిశీలించాలి. పంట ఉత్పత్తుల క్రయ విక్రయాల్లో రైతులను ధ్రువీకరించాలి. పంట కోత ప్రయోగాలు నిర్వహించి, దిగుబడులను అంచనా వేయాలి.

# అన్నదాత ఆశలకు విపత్తి

పెద్దపల్లి:సీజన్ ఆరంభంలో ఆశలు రేకెత్తించిన ధరలు, మధ్యలో పడిపోయినా చివరి నాటికి గతేడాది మాదిరిగా పురోగమిస్తాయనుకున్న అన్నదాతకు నిరాశనే కలిగిస్తున్నాయి. ధర పెరగడం పక్కన బెడితే, ప్రస్తుత ధర నిలబడుతుందా? లేదా? అనే సందేహాల నడుమ పత్తి విక్రయాలకు ఊగిసలాడుతున్నారు. వ్యాపారుల అంచనా ప్రకారం ప్రస్తుత సీజన్‌లో పండిన పత్తిలో ఇప్పటికీ 40 శాతం వరకు రైతుల ఇళ్ల వద్దే ఉండిపోయింది. రూ.9 వేల నుంచి రూ.10 వేల మార్కుకు చేరుతుందనే ఉద్దేశంతో అన్నదాత వేచి చూస్తుండటంతో మార్కెట్‌కు తక్కువ పరిమాణంలోనే పత్తి వస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా సీజన్ చివరలో పత్తి ధరలు పడిపోతుండటానికి అధికారులు, వ్యాపారులు కారణాలను అన్వేషిస్తున్నారు. సాధారణంగా పత్తి, ఇతర వ్యవసాయోత్పత్తుల ధరలను ఇక్కడి నుంచి ఎగుమతులు, ఇతర దేశాల నుంచి జరిగే దిగుమతులు ప్రభావితం చేస్తాయి. దేశీయంగా రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం పత్తి ఎగుమతి సుంకాన్ని తగ్గించి, దిగుమతులపై ఆంక్షలు విధించింది. అయితే అంతర్జాతీయ విపణిలో ధరలు తక్కువగా ఉండటం, చైనా నుంచి ఆశించిన స్థాయిలో ఆర్డర్లు రాకపోవడం దేశీయ మార్కెట్‌పై ప్రభావం చూపుతోంది. అలాగే గతానికి భిన్నంగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా పత్తి ధరలు ఏకరీతిగానే ఉంటున్నాయి. వివిధ మార్కెట్‌లలో నాణ్యతను బట్టి ధరలో రూ.100 నుంచి రూ.200 వరకు వ్యత్యాసం ఉంటుంది. కరోనా సమయంలో వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తులు నిలిచిపోవడంతో దేశీయంగా పత్తి బేళ్ల నిల్వలు అధికంగా ఉండటం కూడా ప్రస్తుత ధరల అనిశ్చితికి కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఉక్రెయిన్ నుంచి రావాల్సిన పొద్దుతిరుగుడు నూనెల దిగుమతులు నిలిచిపోయాయి.



ఫలితంగా దేశీయంగా నూనెల ధరలు విపరీతంగా పెరిగాయి. దీని ప్రభావం పత్తి గింజలపై కూడా పడింది. గింజల నుంచి నూనె లభిస్తుండటం, మన రాష్ట్రంలోని పత్తి గింజల పరిమాణం ఎక్కువగా ఉండటం కూడా ఈ సీజన్ మొదట్లో పత్తి ధరలు పెరగడానికి కారణమైంది. క్రమంగా ఉక్రెయిన్‌తో పాటు రష్యా నుంచి కూడా భారీగా పొద్దుతిరుగుడు నూనెలు దిగుమతి అవుతుండటంతో దేశీయంగా నూనెల ధరల స్థిరీకరణ జరిగింది. దీంతో పత్తి గింజల ధరలు పడిపోయాయి. సీజన్ మొదట్లో క్వింటాలు పత్తి గింజల ధర రూ.4500 వరకు పలికింది. ప్రస్తుతం వీటి ధర రూ.3000 నుంచి రూ.3100 వరకే పరిమితం కావడం పత్తి ధరను ప్రభావితం చేస్తోంది. మన వద్ద పండే పత్తిలో 64 శాతం గింజ, 33 శాతం దూది లభిస్తుంది. 3 శాతం తరుగు ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో పత్తి ధర పెరుగుదల కష్టంగానే కనిపిస్తోందని కొనుగోలుదారులు అభిప్రాయపడుతున్నారు.

# ఇక ఒకే చోట సమాచారం



సంగారెడ్డి: 2023-24 సంవత్సరానికి పాఠశాలల వివరాలు సేకరిస్తున్నారు. గతేడాది నుంచి యూ డైస్ ప్లస్ (యునిఫైడ్ డిస్ట్రిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్) పేరుతో అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మొదటి విడత శిక్షణ అంతర్జాలం ద్వారా పూర్తి చేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకులాలు, కస్తూర్బాలు, ఆదర్శ పాఠశాలల్లో ఏటా యూ డైస్ పేరుతో సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు నమోదు చేశారు. మరిన్ని వివరాలు జోడించి కొన్ని మార్పులు చేయనున్నారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, మౌలిక సమాచారాన్ని సర్కారు, ప్రైవేట్‌వి ఒకే చోట నమోదు చేస్తారు. పాఠశాలల మూసివేసినా, ప్రారంభించినా వెనువెంటనే నమోదు చేయాల్సి ఉంటుంది. వివరాలు ఒకే చోట కనిపిస్తే ఏ పాఠశాలకు ఏం అవసరం ఉందో కూడా అధికారులు తెలుసుకునే వీలుంటుంది. నిధులు విడుదలకు ఉపయుక్తంగా ఉంటుంది. జాప్యానికి తెర: యూడైస్‌లో పాఠశాల స్థితిగతులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులే అంతర్జాలంలో నమోదు చేయాలి. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు పరిశీలిస్తారు. అక్కడి నుంచి రాష్ట్ర స్థాయికి వివరాలు పంపాక అనేక తప్పులు దొర్లుతున్నాయి. గతంలో వీటిని సరి చేసుకునేందుకు వీలుండేది కాదు. కొత్త విధానం వల్ల తప్పులుంటే సరిదిద్దుకోవచ్చు. ఈ ఏడాది నమోదు చేసిన వివరాలు ఆధారంగానే 2023-24 విద్యా సంవత్సరానికి పుస్తకాలు, ఏకరూప దుస్తులు మౌలిక వసతులకు నిధులు అందుతాయి. ఈ విధానం వల్ల జాప్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. ఈ విధానంతో అన్ని వివరాలు ఒకే చోట ఉంటాయని, దీని వల్ల నిధులు సులువుగా విడుదల అయ్యే అవకాశం ఉంటుందని జిల్లా విద్యాధికారి రాజేశ్ పేర్కొన్నారు.

# అందుబాటులో 'డయాలసిస్' సేవలు

ఆర్మూర్ : ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు దవాఖానల్లో అత్యాధునిక సౌకర్యాలను కల్పిస్తున్నది. కార్పొరేట్ దవాఖానలకు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన సేవలను అందిస్తున్నది. పలు దవాఖానల్లో అత్యవసర సేవలను సైతం అందుబాటులోకి తీసుకువచ్చింది. ముఖ్యంగా డయాలసిస్ రోగులకు సమీప దవాఖానల్లో కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి ఉపశమనం కలిగించింది. ఇందులో భాగంగా ఆర్మూర్ వంద పడకల దవాఖానలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయగా.. జనవరి 5న స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రారంభించిన నెలరోజుల వ్యవధిలో 381 మంది డయాలసిస్ రోగులకు సేవలు అందించడం గమనార్హం. ప్రస్తుతం కేంద్రంలో 32 మంది చికిత్స పొందుతున్నారు. డయాలసిస్ రోగికి వారంలో రెండు నుంచి మూడు సార్లు రక్తం శుద్ధి చేస్తున్నారు. ఒక్కో రోగికి ఒకసారి డయాలసిస్‌కు నాలుగు గంటల సమయం తీసుకుంటున్నారు. దవాఖానలో మొత్తం ఐదు మిషన్లను ఏర్పాటు చేయగా..ప్రతిరోజూ ఉదయం 7 నుంచి రాత్రి 8గంటల వరకు మూడు షిఫ్ట్‌ల్లో డయాలసిస్ రోగులకు సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రం వరంలా మారింది. ఆర్మూర్ ప్రభుత్వ



దవాఖానలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో స్థానికంగా ఉన్న రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది.గతంలో నిజామాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. వ్యయప్రయాసలతో వెళ్లి డయాలసిస్ చేయించుకున్న రోగులు ఇప్పుడు ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానలోనే వైద్యసేవలను పొందుతున్నారు.ఆర్మూర్‌తో పాటు బాల్కొండ, మెట్‌పల్లి ప్రాంతాల నుంచి కూడా వ్యాధిగ్రస్తులు ఆర్మూర్‌కు వచ్చి డయాలసిస్ చేయించుకుంటున్నారు.

# చలానా మేళతో.. కోట్లకు కోట్లు పొంగి పొర్లుతోన్న ఖజానా

హైదరాబాద్ : కొండలా పేరుకు పోయిన ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు మెసేజ్ ల మీద మేసేజ్ లు పంపినా స్పందించని తెలంగాణ ప్రజలు.. ఇప్పుడు మాత్రం ఒకే ఒక్క ప్రకటనతో.. ఉరుకులుపరుగులు తీస్తున్నట్లుగా తమకున్న పెండింగ్ చలానాల్ని పూర్తి చేస్తున్న వైనం చూస్తే.. ఆశ్చర్యంతో అవాక్కు అవ్వాల్సిందే. ట్రాఫిక్ ఉల్లంఘనలకు ఎడాపెడా విధించే చలానాల్ని విధించటం ఒక ఉద్యమంగా ట్రాఫిక్ పోలీసులు వేసేవారు. నెలావారీ టార్గెట్లు విధించి మరీ వేసిన చలానాలు మొత్తంగా కోట్లాది చలానాలుగా పేరకుపోయాయే కానీ.. వాటికి విధించిన ఫైన్లు మాత్రం వసూలు కాని పరిస్థితి. ఇలాంటి వేళ.. కోట్లాది చలానాలను క్లియర్ చేయటంతో పాటు.. కేసుల్ని ఒక కొలిక్కి తీసుకురావటం.. ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూర్చేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు వినూత్న పథకాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ట్రాఫిక్ చలానాల్ని క్లియర్ చేసేందుకు వీలుగా.. డిస్కౌంట్ మేళాను షురూ చేశారు. ఇందులో భాగంగా టూ వీలర్ మీద ఉన్న చలానా మొత్తంలో కేవలం 25 శాతం చెల్లిస్తే చాలు.. మిగిలిన 75 శాతం రాయితీగా ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు. దీనికి సంబంధించిన సాఫ్ట్ వేర్ ను సిద్ధం చేసి.. ఈ నెల ఒకటి నుంచి ఈ మేళాను షురూ చేశారు. ఈ మేళాకు ఆశించిన దాని కంటే ఎక్కువ స్పందన



లభిస్తోంది. తొలి మూడు రోజుల్లో ఏకంగా 40 లక్షల చలానాలు క్లియర్ అయ్యాయి. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ఏకంగా రూ.40 కోట్ల ఆదాయం జమ కావటం గమనార్హం. పెండింగ్ లో ఉన్న చలనాలకు కేవలం నెల రోజుల కాల పరిమితితో డిస్కౌంట్ మేళాను నిర్వహించటం.. ఇందుకు మార్చి 31 చివరి తేదీగా నిర్ణయించటంతో.. చలానాల్ని చెల్లించేందుకు ఆన్ లైన్ లో క్యూ కడుతున్నారు. ఈ డిస్కౌంట్ మేళా షురూ అయిన మొదటి రోజున శివరాత్రి పర్వదినం అయినప్పటికీ ఏకంగా రూ.9 కోట్ల మేర ఆదాయం ఖజానాకు వచ్చింది చేరింది. రెండో రోజున దాదాపు రూ.15కోట్ల మేర ఆదాయం వచ్చింది. ముచ్చటగా మూడో రోజున..

రూ.16 కోట్ల ఆదాయం వచ్చినట్లుగా తెలుస్తోంది. అంటే.. కేవలం మూడు రోజుల వ్యవధిలో పెండింగ్ చలానాలు క్లియర్ చేసుకున్న వాహనదారుల పుణ్యమా అని..తెలంగాణ రాష్ట్ర బొక్కసంలో రూ.40 కోట్లు జమ కావటం విశేషం. మరో 28 రోజుల పాటు చలానాలు చెల్లించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. వీలైనంత త్వరగా తమకున్న పెండింగ్ చలానాలు క్లియర్ చేయటం మీద వాహనదారులు ప్రత్యేక ఆసక్తిని ప్రదర్శించటం గమనార్హం.కరోనా నేపథ్యంలో పెండింగ్ చలానాల క్లియరెన్సు నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ చలానా మేళాకు ఒక సెకనులో గరిష్ఠంగా 45 వేల హిట్లు వచ్చాయని.. నిమిషానికి 700 చలానాలు చెల్లింపులు జరిగినట్లుగా పోలీసులు చెబుతున్నారు. భారీగా పెరిగిన రద్దీని తట్టుకునేలా వెబ్ సైట్ సర్వర్ సామర్థ్యాన్ని పెంచామని.. నిమిషానికి వెయ్యి చలానాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి యథావిధిగా పాత పద్ధతిలోనే జరిమానాలు విధిస్తామని.. ఈసారి చలానాలు చెల్లించకుంటే రాయితీ కల్పిస్తారన్న ఆలోచన వద్దని.. ఈసారి ఉల్లంఘనులపై చట్టప్రకారం చర్యలు ఖాయమని తెలంగాణ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. తాజాగా వసూలు అవుతున్న వసూళ్ల తీరు చూస్తే.. రికార్డు స్థాయిలో ఆదాయం ఖజానాకు చేరే అవకాశం ఉందన్న మాట వినిపిస్తోంది.

# బాల్య వివాహం చట్టరీత్యా నేరం ఎస్ఐ సాంబమూర్తి

రామడుగు: రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్ చిలుముల రజిత ప్రభాకర్ ఆధ్వర్యంలో బాల్య వివాహం నిర్మూలన, అక్షరాస్యత పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామడుగు ఎస్ఐ సాంబమూర్తి హాజరై అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఐ సాంబమూర్తి మాట్లాడుతూ ఆడ పిల్లలకి చిన్న వయసులోనే వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. చిన్న వయసులోనే తల్లి కావడంతో పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఎదగరని పేర్కొన్నారు. పెళ్లీడు వచ్చేవరకు ఆడపిల్లలను చదివించాలి అన్నారు. అనంతరం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అప్పుడే పుట్టిన ఆడ శిశువు నుంచి పెళ్లీడు వచ్చి పెళ్లి చేసే అంత వరకూ అనేక రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం గ్రామీణ బ్యాంక్ నోడల్ అధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నేడు దేశం డిజిటల్ ఇండియా గా మారిందన్నారు. సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోటేషనీ ఉప సర్పంచ్ ముచ్చింతల నరేందర్ రెడ్డి, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చిలుముల ప్రభాకర్, ఎంపీటీసీ కనకయ్య వార్డు సభ్యులు, కార్యదర్శి త్రిదండి శ్రీనివాస్, వివో సుజాత,కృష్ణవేణి, అంగన్వాడి టీచర్ సరోజన,మోహన, ఏఎన్ఎం బండారి తార, ఆశ వర్కర్ మంగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# భూ వివాదంలో మంచు ఫ్యామిలీ

తిరుపతి, : మంచు మోహన్ బాబు ఫ్యామిలీ భూ వివాదంలో చిక్కుకుంది. ఆయన తన సొంత మండలం చిత్తూరు జిల్లా చంద్రగిరిలో ప్రభుత్వానికి చెందిన భూముల్ని తమపై రాయించుకున్నారని ఆన్ లైన్ చేయించుకున్నారని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. మోహన్ బాబు పేరుపై రెండున్నర ఎకరాలు, ఆయన పెద్ద కుమారుడు విష్ణుపై దాదాపుగా మరో రెండెకరాల స్థలం ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఆన్ లైన్లో నమోదయింది. ఈ వివరాలు ఈ సేవ నుంచి బయటకు వచ్చాయి. ఇందులో ఆయనకు ప్రభుత్వం డి పట్టా ద్వారా ఇచ్చిందని తెలుపుతూ ఉంది. 2015లో ఇలా కేటాయించినట్లుగా రికార్డులలో ఉంది. డీ పట్టాలంటే ప్రభుత్వం పేదలకు ఇళ్లు నిర్మించుకోమని.. లేదా పొలం సాగు చేసుకోమని ఇచ్చే పట్టారు. సాధారణంగా బడుగు, బలహీనవర్గాలకు ఆదాయ వనరులు లేని వారికి ఇస్తారు. వీటిని అసైన్డ్ ల్యాండ్స్ అని కూడా అనొచ్చు. ఈ భూముల్ని మోహన్ బాబు ఫ్యామిలీకి ఎలా ఇచ్చారు ? ఏ ప్రాతిపదికన ఇచ్చారు ? అన్నదానిపై స్పష్టత లేదు. ప్రభుత్వం ఏమైనా ఉత్తర్వులు ఇచ్చిందా లేకపోతే సొంతంగా అధికారులతో లాబీయింగ్ చేసుకుని ఆ భూమిని మోహన్ బాబు ఫ్యామిలీ సొంతం చేసుకుందా అన్నది తేలాల్సి ఉంది. మోహన్ బాబు కుటుంబం ఈ ఆరోపణలపై ఇంత వరకూ స్పందించలేదు. కానీ ఇది తీవ్రమైన విషయంగా మారే అవకాశం ఉంది.

ఆ భూమి మోహన్ బాబు, ఆయన కుమారుడిపై మారడం అనేది ఎవరి పని అనేది తేలేది క్రిమినల్ కేసులు పెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చి ఉంటే మరింత రాజకీయ వివాదం అవుతుంది. ప్రభుత్వానికి తెలియకుండా అధికారులతో కుమ్మక్కయి ఆ భూమికి పత్రాలు సృష్టించుకుని ఉంటే మాత్రం మోహన్ బాబు ఫ్యామిలీ తీవ్ర ఇక్కట్లలో పడినట్లే అనుకోవాలి. అయితే ఎవరూ చేయకుండా ఈ భూముల పేర్లు మోహన్ బాబు ఆయన కుటుంబసభ్యుల పేర్లపైకి మారే అవకాశమే లేదు. ఇది ప్రభుత్వ భూములు కాబట్టి ఈ విషయాన్ని ఇవాళ కాకపోతే రేపైనా ప్రభుత్వాలు విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉంటుంది. దీనిపై మోహన్ బాబు ఫ్యామిలీ స్పందించి వివరణ ఇస్తే అనవసర ప్రచారాలకు తెరపడే అవకాశం ఉంది.

# వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు ఇక స్వస్తి

**ఉద్యోగులకు ఆఫీసలు నుంచి మెయిళ్లు**
**గూగుల్ కూడా తన ఉద్యోగులకు సందేశాలు**
**ఏప్రిల్ నాలుగు నుంచి ఇక హాజరు తప్పనిసరి**



న్యూఢిల్లీ: కరోనా వ్యాప్తి నివారణ చర్యలో భాగంగా అనేక సంస్థలు.. తమ ఉద్యోగులకు విధులను ఇంటినుంచి నిర్వహించే అవకాశం కల్పించింది. అయితే గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ వ్యాప్తి నెమ్మదించింది. అంతేకాదు.. వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా దాదాపు పూర్తి అయింది. దీంతో చాలా సంస్థలు మళ్ళీ తమ ఉద్యోగులను తిరిగి ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్నాయి. తాజాగా సెర్చింజన్ దిగ్గజ సంస్థ గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాకు చెందిన తమ ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసులకు రావాలిందిగా కోరింది. వాలంటరీ వర్క్ ఫ్రం హోం ఆప్షన్‌కు దిగ్గజ సెర్చింజన్ సంస్థ స్వస్తి పలికింది. ఈ మేరకు తమ సంస్థకు చెందిన ఉద్యోగులకు మెయిల్స్ పంపిస్తున్నారు.. ఇదే విషయంపై గూగుల్ వైఎస్ ప్రెసిడెంట్ జాన్ కేసీ స్పందిస్తూ.. బే ఏరియా సహా పలు అమెరికన్ లోని అనేక ప్రాంతాల ఉద్యోగులను ఏప్రిల్ 4 నుంచి ఆఫీసుకు రమ్మనమని చెప్పినట్లు పేర్కొన్నారు. అంతేకాదు గతరెండు సంవత్సరాలుగా తమ ఉద్యోగుల్లో ఎక్కువమంది ఇంటినుంచి విధులను నిర్వర్తిస్తున్నారని.. అయితే కరోనా క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో బే ఏరియా సహా పలు లొకేషన్స్‌లో తమ ఎంప్లాయిస్ ను హైబ్రిడ్ వర్క్ వీక్ పద్ధతిలోఆఫీసులకు రప్పిస్తామని చెప్పారు. అయితే ఆఫీసుకు వచ్చే ఉద్యోగులకు కొన్ని సూచనలు కూడా చేశారు. విధులకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని.. వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా కరోనా నిబంధనలు పాటించాలని డేవిడ్ రాడ్‌క్లిఫ్ ఉద్యోగులకు పంపిన మెయిల్ లో స్పష్టం చేశారు. అంతేకాదు తమ సంస్థలోని ఫిట్‌నెస్ సెంటర్లు, షటిల్ సర్వీసులు, పాంట్రీలు వంటి ప్రదేశాలను కూడా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. అయితే ప్రస్తుతం అమెరికాకు చెందిన గూగుల్ ఉద్యోగులకు మాత్రమే వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు క్యాన్సిల్ చేస్తున్నామని.. చెప్పారు.

# పవన్ సంచలన నిర్ణయం తీసుకుంటారా.. ?

**అమరావతి:** ఏపీలో వైసీపీ టీడీపీ తరువాత జనసేన మీదనే అందరి చూపు ఉంది. ఇంకా చెప్పాలంటే పై రెండు పార్టీలను చూసేసిన సినిమాలుగా ఏపీ జనాలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో రాజకీయ శూన్యత అయితే బాగా ఉంది అని అంటున్నారు. ఎవరో ఒకరు ముందుకు వచ్చి గట్టిగా నిలబడితే వరమాల వేయడానికి జనాలు ఎదురుచూస్తున్నారు. అలాంటి బంపర్ ఆఫర్ అయితే ఏపీ పాలిటిక్స్ లో ఉంది. అయితే ఏపీలో ఇపుడు టీడీపీ హడావుడి మాత్రమే కనిపిస్తోంది. రాజకీయ క్షేత్రంలో పవన్ పెద్దగా కనిపించడంలేదు. ఆయన అడపా దడపా వచ్చి మీటింగ్స్ పెట్టి వెళ్తున్నారు. పవన్ ఇపుడు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే రాజకీయాలు అంటేనే నిరంతర ప్రయాణం. ఎక్కడా ఆగేందుకు టైమ్ అసలు ఉండదు. కానీ పవన్ మాత్రం సినిమాలను వరసబెట్టి చేసుకుంటూ వెళ్తున్నారు. లేటెస్ట్ హిట్ భీమ్లా నాయక్ ఇచ్చిన హుషార్ తో ఆయన మరిన్ని కమిట్మెంట్స్ కూడా పెట్టుకుంటున్నారు అని టాక్ అయితే ఉంది. సరే సినిమాలు పవన్ కి జీవనాధారం. అందులో తప్పు లేదు ఇపుడున్న రాజకీయ నాయకులలో వ్యాపారాలు చేసుకునే వారున్నారు. పవన్ సినిమాల ద్వారానే ఆర్జన కాబట్టి అలా చేసుకోవాల్సిందే. కానీ మరీ అందులోనే మునిగిపోతే బంగారం లాంటి అవకాశాలు ఏపీలో పోతాయేమో అన్న చింత అయితే క్యాడర్ లో ఉంది. అలాగే రాజకీయ పరిశీలకులలో కూడా ఉంది. నిజానికి పవన్ పొలిటికల్ గా రీ సౌండ్ చేయడానికి ఇదే సరైన సమయం అంటున్నారు. మరికొద్ది నెలలలో ఏపీలో వైసీపీ సర్కార్ మూడేళ్ళ పాలన పూర్తి చేసుకోబోతోంది. ఇప్పటికే ప్రభుత్వం పట్ల జనాల్లో వ్యతిరేకత ఎంతో కొంత వచ్చింది. దాన్ని పట్టుకుని ముందుకు దూకితే రానున్న రోజుల్లో ఇది ఇంకా పెరిగితే జనసేన లాంటి పార్టీలకే



అడ్వాంటేజ్ గా మారుతుంది. దాంతో పవన్ కార్యక్షేత్రంలో ఉండాలన్న డిమాండ్ అయితే వస్తోంది. ఏపీలో వరసబెట్టి పాలనా వైఫల్యాలు కనిపిస్తున్నాయి. ఇక రెండేళ్ళుగా శేష ప్రశ్నగా మిగిలిన అమరావతి విషయంలో హైకోర్టు తుది తీర్పు చెప్పి వివాదాన్ని పరిష్కరించింది. దాంతో అమరావతి ఇష్యూలో వైసీపీ అతి పెద్ద ఫెయిల్యూర్ ని ఎదుర్కొంటోంది. అలాగే వైసీపీ ఏలుబడిలో అభివృద్ధి లేదన్న మాట కూడా ఉంది. మొత్తానికి చూస్తే కొత్త పార్టీగా జనాల ముందు సరికొత్త ఆలోచనలతో వస్తే పవన్ జనసేనకు జెండా పట్టే వారు పెద్ద ఎత్తున ఉంటారు మరి ఈ నెల 14న జనసేన ఆవిర్భావ సభ ఉంది. ఆ సభలో అనేక సంచలన నిర్ణయాలు పవన్ ప్రకటిస్తారు అంటున్నారు. అందులో భాగంగా ఆయన సినిమాలను తగ్గించుకుని తొందరలోనే జనాల్లోకి వస్తారు అన్న మాట కూడా వినిపిస్తుంది. అదే జరిగితే అధికార వైసీపీకి అది పెద్ద సవాల్ గా మారుతుంది అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మరుగుదొడ్ల నిర్వహణ.. వివాదం

గుంటూరు, : గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించే ప్రజా మరుగుదొడ్ల వద్ద రుసుం వసూలుకు వార్డు సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులను నియమిస్తూ మున్సిపల్ అదనపు కమిషనర్ నిరంజన్‌రెడ్డి జారీ చేసిన సర్క్యులర్ ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపింది. గుంటూరులోని ఐదుచోట్ల ఉన్న మరుగుదొడ్ల నిర్వహణకు గతంలో ఉన్న కాంట్రాక్టు సంస్థ గడువు తీరడంతో మళ్లీ టెండర్లు పిలిచేందుకు న్యాయపరమైన చిక్కులు ఉండడం వల్ల నేరుగా సచివాలయాల ఉద్యోగులను మూడు సిఫ్టులుగా ఇక్కడ పనిచేయాలని అదనపు కమిషనర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 నుంచి తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈ విధులు నిర్వహించాలని ఆదేశించారు. రుసుం వసూలుపై పర్యవేక్షణ బాధ్యతలను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు కేటాయించారు. గుంటూరులోని గాంధీ పార్కు, బండ్ల బజారు, కృష్ణాపిక్చర్ ప్యాలెస్, ఎన్‌టీఆర్ బస్టాండ్, కొల్లి శారదా మార్కెట్ తదితర ప్రదేశాల్లో ఉన్న మరుగుదొడ్లకు ఒక్కో చోట ముగ్గురు వార్డు కార్యదర్శులను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వీరి విధులను పర్యవేక్షించేందుకుఆయా ప్రాంతాల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను పర్యవేక్షకులుగా నియమించారు. అంతేగాక ఒక్కో వార్డు కార్యదర్శి ఎంత రుసుము వసూలు చేయాలో లక్ష్యం కూడా నిర్దేశించారు. గాంధీ పార్కు వద్ద రోజుకు రూ.ఐదు వేలు, బండ్ల బజారులో రోజుకురూ.300, కృష్ణాపిక్చర్ ప్యాలెస్ వద్ద రోజుకురూ.400, ఎన్‌టీఆర్ బస్టాండ్ వద్ద రోజుకురూ.1,000, కొల్లి శారదామార్కెట్ వద్ద రూ.2000 వసూలు చేయాలని నిర్దేశించారు. ఈ ఉత్తర్వులపై సచివాలయ ఉద్యోగులు భగ్గుముంటున్నారు. ఈ అంశం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మంగళవారం సాయంత్రం అదనపు కమిషనర్ నిరంజన్ రెడ్డి వివరణ ఇచ్చారు. రుసుము వసూలు బాధ్యత పారిశుధ్య కార్మికులదని, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి పర్యవేక్షణ చేయాలని సూచించామని పేర్కొన్నారు. దీనిపై మళ్లీ మరో సర్క్యులర్ ఇస్తామని తెలిపారు. ఉన్నత చదువులు చదివి పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందిన వారిని ప్రభుత్వం ఇలాగేనా చూసేది అని సచివాలయాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకమ్మరావు ప్రశ్నించారు. అధికారులు సచివాలయ ఉద్యోగులను చాలా చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రష్యా శాటిలైట్ పై భారత్ పతాకం

న్యూఢిల్లీ, : ఉక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత అంతరిక్ష పరిశ్రమ కూడా గందరగోళంలో పడింది. రష్యా శాటిలైట్ లాంచింగ్ రాకెట్ నుంచి కొన్ని దేశాల జెండాలను తొలగించింది. ఈ మొత్తం విషయానికి సంబంధించిన వీడియోను రష్యన్ స్పేస్ ఏజెన్సీఅధిపతి డిమిత్రి రోగోజిన్ షేర్ చేశారు. ఈ వీడియోను పంచుకుంటూ, “బైకోనూర్‌లోని మా బృందం కొన్ని దేశాల జెండాలు లేకుండా మా రాకెట్ మెరుగ్గా ఉంటుందని నిర్ణయించుకుంది” అని రాశారు. రాకెట్‌పై భారత జెండాను అమర్చగా, అమెరికా, జపాన్, యూకే దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు వీడియోలో కనిపించింది. ఈ జెండాలు కజకిస్తాన్‌లోని బైకోనూర్‌లోని రష్యన్ లాంచ్ ప్యాడ్ నుండి రష్యన్ స్పేస్ రాకెట్ నుంచి తొలగించారు. రోస్కోస్మోస్ అతిపెద్ద రష్యన్ అంతరిక్ష సంస్థ. భారతదేశానికి చెందిన ఇస్రో తన రాకెట్‌తో ప్రపంచం నలుమూలల నుండి ఉపగ్రహాలను ప్రయోగించినట్లే, రోస్కోస్మోస్ కూడా చేస్తుంది. రోస్కోస్మోస్ తన రాకెట్ నుండి మార్చి 4న మూడు డజన్ల ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. కానీ ఇప్పుడు రష్యా ఏజెన్సీ ఇందుకు నిరాకరించింది. శుక్రవారం మార్చి 4 ప్రణాళిక ప్రకారం మూడు డజన్ల వన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించబోమని తెలిపింది. ప్రత్యేకించి కంపెనీ కొత్త డిమాండ్లను తీర్చే వరకు ఈ నిషేధం ఉంటుందని రష్యన్ అంతరిక్ష సంస్థ పేర్కొంది. ఇంటర్నెట్ అనేది బ్రిటీష్ ప్రభుత్వానికి పాక్షికంగా స్వంతమైన కమ్యూనికేషన్ ఉపగ్రహ సంస్థ. వన్‌వెబ్ శుక్రవారం రష్యా సోయుజ్ రాకెట్‌లో 36 ఉపగ్రహాలను ప్రయోగించాలని భావించింది. కానీ లాంచ్ జరగదని రోస్కోస్మోస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఉపగ్రహాలను రాకెట్ ప్రయోగిస్తున్న వీడియో ఇది. ఇందులో కొన్ని దేశాల జెండాలను తొలగిస్తున్నట్లు చూపిస్తున్నారు.వాస్తవానికి, ఉక్రెయిన్ దాడికి అమెరికా దాని మిత్రదేశాలు రష్యా ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకున్నందున రష్యా కూడా ఈ దేశాలపై కోపంగా ఉంది. రష్యా విమానాలకు అమెరికా తన గగనతలాన్ని మూసివేసింది.

అమెరికా అధ్యక్షులు జో బిడెన్ ఉక్రెయిన్‌కు బిలియన్ డాలర్లు ప్రకటించారు. రష్యాలో, ఒక వైపు ఉక్రెయిన్ దాడికి వ్యతిరేకంగా నిరసన, మరోవైపు బ్యాంకు శాఖల వెలుపల పొడవైన లైన్లు ఉన్నాయి. అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్ కూడా పుతిన్‌పై ఆర్థిక ఆంక్షలు విధించింది. బీమా విషయంలో బ్రిటన్ తన నిబంధనలను కఠినతరం చేసింది. రష్యా అంతరిక్ష పరిశ్రమలోని కంపెనీలకు బ్రిటన్‌లో బీమా ఉండదని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ అన్నారు

# కొత్త నిబంధనాలతో ఉపాధి హామీ

శ్రీకాకుళం, : పాధి హామీలో కొత్త నిబంధనలు కూలీలకు తలనొప్పిగా మారాయి. గ్రూపుల ఏర్పాటులో జాప్యం కారణంగా పూర్తిస్థాయిలో పనులు కల్పిస్తారో, లేదో అన్న సందేహం తలెత్తుతోంది. ఉపాధి నిధుల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిం చడంతో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసు (టిసిఎస్) సాఫ్ట్‌వేర్ స్థానంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సాఫ్ట్‌వేర్ కేంద్రంగా అమల్లోకి తెచ్చింది. దీంతోపాటు మరికొన్ని నిబంధనలు తీసుకొచ్చింది. దాని ప్రకారం పనులు కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 38 మండలాల పరిధిలో 1096 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 6.24 లక్షల జాబ్‌కార్డులు ఉన్నాయి. 44,400 గ్రూపుల ద్వారా 1.92 కోట్ల మందికి ఉపాధి కల్పించే వారు. ఈ ఏడాది 2.48 కోట్ల మందికి పని కల్పించాలని లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో సుమారు 20 మంది సభ్యులు ఒక్కో గ్రూపులో ఉండేవారు. వారికి ఒక మేట్ ఉండగా, గ్రూపు సభ్యులతో కలిసి పనులు చేసేవారు. నూతన నిబంధనల ప్రకారం పాత గ్రూపులను రద్దు చేసి కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ గ్రూపులకు మహిళలను మేట్లుగా నియమిస్తారు. గ్రూపు సభ్యులతో కలిసి మేట్‌లు ఎటువంటి పనులు చేయకుండా గ్రూపు సభ్యుల హాజరు తదితర అంశాలను పర్యవేక్షిస్తూ మొబైల్ ద్వారా మేట్లు అందించాల్సి ఉంటుంది. వీరికి వేతనాన్నీ ఇవ్వనున్నారు.సుమారు 80 నుంచి 120 మంది కూలీలతో ఒక గ్రూపు ఏర్పాటు చేయాల్సి ఉంది. కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత సా ధించిన మహిళను ఒక్కో గ్రూపునకు మేట్‌గా



నియమించే ప్రక్రియ సాగుతోంది. ఇది పూర్తయిన తర్వాత కూలీలకు పూర్తిస్థాయిలో అధికారి కంగా పనులు కల్పించాల్సి ఉంది. అయితే ఇక్కడే అసలు సమస్య ఎదురవుతోంది. గ్రూపుల ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుం డడంతో పూర్తిస్థాయిలో పనులు కల్పించలేని పరిస్థితి నెలకొంది. గత నెల 18వ తేదీ వరకు జిల్లాలో మూడు వేల గ్రూపులు మాత్రమే ఏర్పడ్డాయి. మిగిలిన గ్రూపులు పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో వేగవంతం కావాల్సి ఉంది.

ఈ నేపథ్యంలో మండలాల్లో గ్రూపుల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేసి, పనుల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. కొత్త నిబంధనల ప్రకారం గ్రూపులు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు. ప్రతిఒక్కరికీ పని కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఉపాధి హామీ అధికారులు చెప్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**